జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 8 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 304 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

**పుదుచ్చేరి, తమిళనాడుకు ఉత్తమ్ నియామకం**

**న్యూఢిల్లీ,జనవరి7(ప్రజాజ్యోతి):** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారంనాడు నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు-పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌కు ఈ

మిగతా1 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**నవీన్ రావు తండ్రికి సిట్ నోటీసులు**

**హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్

మిగతా 2లో..

# త్వరలో పురపోరు!?

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్

కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం




**హైదరాబాద్, జనవరి7(ప్రజాజ్యోతి):** తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,

మిగతా 2లో..

## అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

**అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది**

**భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక**

**న్యూఢిల్లీ,జనవరి7(ప్రజాజ్యోతి):** ఇండియాపై అమెరికా కక్ష కట్టినట్లే ఉంది. ఇటీవల అగ్రరాజ్యం వ్యవహరిస్తోన్న తీరు చూస్తుంటే అట్లే అనిపిస్తోంది. ఒకవైపు సుంకాల పేరుతో ఇండియాపై ట్రంప్ ఇష్టారీతిన టారిఫ్స్ విధిస్తుంటే.. మరోవైపు భారతీయ విద్యార్థులపై అమెరికా కఠిన ఆంక్షలు విధిస్తుంది. తాజాగా మరోసారి ఇండియన్ స్టూడెంట్స్‌కు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులు ఏదైనా ఉల్లంఘనలకు పాల్పడితే దేశ బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉందని

మిగతా 2లో..



## సిఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి):** సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

## గోదావరి మిగులు జలాలపై
# రాజకీయాలు తగవు

- తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు
- దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి
- దేవాదులకు తామెప్పడూ అభ్యంతరం చెప్పలేదు
- జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం
- జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు
- ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక.. మీడియాతో చంద్రబాబు



**ఏలూరు,జనవరి7(ప్రజాజ్యోతి):** గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య

మిగతా 2లో..

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ?

అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ పారిపోయింది

బీజేపీ మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది

మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శ



**మెదక్,జనవరి7(ప్రజాజ్యోతి):** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్

మిగతా 2లో..

## ఎసిబి వలలో అవినీతి చేపలు

**లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపిడివో**

**హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి):** వివిధ చోట్ల పలువురు అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఎంపీడీవో కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా నందిగామ ఎంపీడీవో సుమతి,

మిగతా 2లో..



## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్

ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి

అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్,జనవరి7(ప్రజాజ్యోతి):** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు

మిగతా 2లో..

## కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**ముగ్గురు ఉగ్రవాదుల హతం**

**శ్రీనగర్,జనవరి7(ప్రజాజ్యోతి):** జమ్మూకశ్మీర్ లోని కథువా జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో గాలింపు చర్యలు జరుపుతున్నట్టు అధికారులు

మిగతా 12లో..

## డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడి

**పట్టుబడ్డ వారిలో ఎఆర్ కానిస్టేబుల్**

**హైదరాబాద్, జనవరి7(ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఈగల్ టీమ్ సోదాలు నిర్వహించింది. కొండాపూర్ మసీద్‌బండ సమీపంలో ఉన్న కోవే స్టేస్‌లో కొందరు వ్యక్తులు డ్రగ్స్

మిగతా 12లో..

## కేసీఆర్ అప్పులు చేసింది
# నిజమే

- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సిఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- కొత్త పల్లవి అందుకున్న కేటీఆర్ణ్
- ఖమ్మంకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమీ లేదు
- బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



**ఖమ్మం,జనవరి7(ప్రజాజ్యోతి):** తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కెటిఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కెటిఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థం కావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు

మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్ !

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరి స్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷–ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

## ఏసిబి వలలో అవినీతి చేపలు

మొదటిపేజీ తరువాయి..

ఏపీవో తేజ్ సింగ్, ఈదులపల్లి కార్యదర్శి చెన్నయ్యను ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ అరెస్ట్ చేశారు. నందిగామ మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో బొబ్బిలి ప్రవీణ్ చేపట్టిన భవన నిర్మాణానికి రూ.3.5లక్షలు లంచం ఇవ్వాలని అధికారులు డిమాండ్ చేశారు. గతంలో రూ.లక్ష ఇచ్చిన ప్రవీణ్.. ఈ వ్యవహారంపై ఏసీబీ అధికారులకు సమాచారం అందించారు. బుధవారం మరో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ముగ్గురినీ ఏసీబీ డీఎస్పీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేటలోని దేవాదాయ శాఖకు చెందిన భూమి సర్వే రిపోర్టు ఇచ్చేందుకు ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ అక్కవరపు కిరణ్ కుమార్ రూ. 1.50లక్షలు లంచం డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో రూ.50వేలు లంచం తీసుకుంటుండగా కిరణ్ కుమార్‌ను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారుద.

### కేసీఆర్ అప్పులు చేసింది

# నిజమే

మొదటిపేజీ తరువాయి..

పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదబారాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో మీ సోదరుడు జగదీష్ రెడ్డి కూడా ఉన్నాడని.. ఆయన తన ఇంట్లో ఆయనే కడుక్కోవట్లేదా? అంటూ సీఎం రేవంత్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ చురకలంటించారు. అమెరికాలో ఎవరింట్లో పనులు వాళ్ళే చేసుకుంటారని.. ఈ విషయం తెలయకుంటే తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు.. మిమ్మల్ని గెలిపించింది ఈ పనికిమాలిన డైలాగుల కోసం కాదని.. పనిచేసి చూపించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు. యూరియా బస్తాల కోసం ప్రతి రోజు షాపుల ముందు రైతులు క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో యూరియా లేనప్పుడు అందుకోసం రూపొందించిన యాప్‌లు ఏమి చేస్తాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యూరియా అంశంలో యాప్‌ల సమస్య రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా మళ్ళీ కార్డులు తీసుకు వస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. వారు 30 శాతం చొప్పున కమీషన్‌లు వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప జిల్లాకు పనికొచ్చే పనులు ఒక్కటి కూడా చేయడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపెట్టారని, ఇదిస్తాం.. అదిస్తాం అని నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏదీ ఇవ్వలేదని విమర్శించారు. అశ్వారావుపేటలో ఒక్క సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా కేసీఆర్ డిజైన్ చేశారని కేటీఆర్ చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, ఇల్లందు నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు, కొత్తగూడెంలో 10 వేల ఎకరాలకు, వైరాలో 20 వేల ఎకరాలకు నీళ్లిచ్చేలా కేసీఆర్‌గారు సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఆ ప్రాజెక్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఈ రెండేళ్లలో ప్రభుత్వం చేసింది ఏమైనా ఉందంటే.. అది ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలేనని, కేటీఆర్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

మొదటిపేజీ తరువాయి..

చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది.

## గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

మొదటిపేజీ తరువాయి..

విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది.

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. ÷ూఎ÷ు కాస్తా అఎ÷ు(కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్)లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమీలేదని కుండబద్దలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఒక నటుడు సినిమాకు టికెట్ల ధర పెంచి మరో నటుడికి పెంచకపోతే అది పక్షపాతం అవుతుందన్నారు. అందరికీ ఒకటే రూల్ ఉండాలి.. అన్ని సినిమాలకు ఒకటే రూల్ ఉండాలని రఘునందన్ తెలిపారు.

## త్వరలో పురపోరు!?

మొదటిపేజీ తరువాయి..

మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ÷ూష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్–ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది.

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

మొదటిపేజీ తరువాయి..

పరిశీలకులను నియమించింది. ఈ నియమకాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్నీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం


మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

## అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

మొదటిపేజీ తరువాయి..

హెచ్చరించింది. అమెరికాలోకి ప్రవేశించడం ఒక హక్కు కాదని.. వీసా హోల్డర్లందరూ స్థానిక చట్టాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పింది. 'యుఎస్ చట్టాలను ఉల్లంఘించడం మీ స్టూడెంట్ వీసాపై తీవ్ర పరిణామాలు చూపించవచ్చు. రూల్స్ బ్రేక్ చేసి అరెస్ట్ అయినా, ఏదైనా చట్టాలను ఉల్లంఘించినా మీ వీసా రద్దు కావొచ్చు. దేశం నుంచి మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే.. భవిష్యత్తులో యుఎస్ వీసాలకు మీరు అనర్హులుగా మారవచ్చు. నియమాలను పాటిస్తూ మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేయకండి. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక హక్కు, పూర్తి హక్కు కాదు' అని యుఎస్ ఎంబసీ పేర్కొంది. అమెరికాలో ఉన్న సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించింది. ట్రంప్ రెండో అమెరికా పగ్గాలు చేపట్టాక కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో స్టూడెంట్ వీసా ఒకటి. స్టూడెంట్ వీసా ఫీజులను భారీగా పెంచడం, తప్పనిసరి సోషల్ మీడియా తనిఖీ వంటి కఠిన ఆంక్షలు విధించారు. ట్రంప్ పరిపాలన ఆంక్షలతో స్టూడెంట్స్ అమెరికా వెళ్లడం కష్టతరంగా మారింది.



# ఆశ్రమ పాఠశాలలో ప్రహరీని ర్మాణానికి భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- పాఠశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తా - పాఠశాలలో చదివే అందరూ నా బిడ్డలే
- ఏ సమస్య ఉన్నా అండగా ఉంటా - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**నేరడిగొండ, జనవరి 7, (ప్రజా జ్యోతి) :** నెరడిగొండ మండలంలోని కుం టాల గ్రామంలో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ని ర్వహించిన ప్రహరీ గోడ నిర్మా ణానికి భూమిపూజ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా మం జూరు అయిన రూ.10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థిని మాట్లాడుతూ మా పాఠశాలకు అడిగిన వెంటనే సౌకర్యాలు ఎమ్మెల్యే కల్పించారని, ప్రోగ్రాంలకు స్టేజ్ లేదని కోరితే తక్షణమే స్టేజి ని ర్మించారని, కోతుల బెడద ఎ క్కువ ఉందని కోరితే తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయించార ని అన్నారు. అనంతరం ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ ప్రతీ పాఠశాలలో చదివే బిడ్డలు నా బిడ్డలే అని, పాఠ శాలలో ఉన్న



సమస్యలు అన్నీ తీర్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్య క ర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తూనే ఉంటాం - మాజీ మంత్రి జోగురామన్న





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజా జ్యోతి) :** క్రీడాకారులకు తమ వంతుగా ప్రోత్సాహం అందించేందుకు గానూ క్రికెట్ టోర్న మెంట్‌లని ర్వాహణకు సహకారం అందిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న తెలిపారు. బుధ వారం డైట్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న జోగు ఆశన్న భోజమ్మ స్మారకార్థం నిర్వహిస్తున్న ఏసీఎల్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారం భించారు. ముందుగా తన తండ్రి జోగు ఆశన్న, తల్లి జోగు భోజమ్మ చిత్రపటాలకి పుష్పాం జలి సమర్పించారు. అనంతరం క్రీడాకారు లను పరిచయం చేసుకోని ఛత్రపతి యూత్, భు క్తాపూర్ జట్ల టాస్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సహపరిచారు. అనంతరం నిర్వాహ కులు జోగు రామన్నను సత్కరించారు. ఈ సందర్భంగా మా జీ మంత్రి జోగు రామన్న మా ట్లాడుతూ జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలను ప్రోత్స హించేలా కార్యక్రమాలు చేప డుతున్నామన్నారు. ఎన్నికలు వస్తేనే పోటీలు పెట్టాలన్న ఆలోచన తమది కాదని, గతం లోనూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా అనేక టోర్నమెం ట్‌లు నిర్వహించి వారి నైపు ణ్యాలను కనబరిచేలా వేదికను అందిం చామన్నారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రానించేలా క్రీడాకారులకు తమవంతుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలు పోటములు ను సమానంగా చూస్తూ క్రీడా స్ఫూర్తిని కనబరచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అలాల్ అజయ్, సాజిదోద్దీన్, యూనీస్ అక్బానీ, మెట్టు ప్రహ్లాద్ దమ్మపాల్, బుట్టి శివ, అన్నెల వసంత్, ప్రశాంత్, నిర్వాహకులు అయ్యూబ్, జెమీల్ తది తరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు


జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజా జ్యోతి) :** రెవెన్యూ శాఖ పరిధిలోని పెం డింగ్ దరఖాస్తులు, భూ సమ స్యలు, వివిధ సంక్షమ పథకా లతో సంబంధం ఉన్న వినతు లను ఎలాంటి జాప్యం లేకుం డా త్వరితగతిన పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో నిర్వ హించిన ప్రత్యేక సమీక్ష సమా వేశంలో కలెక్టర్ ఈ మేరకు స్ప ష్టం చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరిం చాలన్నారు. ముఖ్యంగా భూ భారతి కింద 60 రోజులకు మించి పెండింగ్ లో ఉన్న దర ఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారిం చి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలు, రెవెన్యూ సదస్సు లలో వచ్చిన వినతులను క్ష ణ్ణంగా పరిశీలించి పరిష్కరిం చాలన్నారు. అదేవిధంగా ఎస్ ఐ ఆర్, ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వ హించాలని ఆదేశించారు. రైతు ఆత్మహత్యలు, పిడుగుపాటు మరణాలు, హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన నివే దికలను త్వరగా పూర్తిచేసి బా ధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీ సుకోవాలన్నారు. నేషనల్ ఫ్యా మిలీ బెనిఫిట్ స్కీమ్ దరఖా స్తులను ఎప్పటికప్పుడు పరి ష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ అ ట్రాసిటీ కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కుల ధృవీ కరణ పత్రాల జారీ, బాధితుల బ్యాంక్ ఖాతాల వివరాల సేక రణ వంటి అంశాలను వేగ వం తం చేయాలని కలెక్టర్ సూచిం చారు. ప్రతి అంశంపై క్షేత్రస్థా యిలో విచారణ జరిపి పార దర్శకంగా ప్రక్రియ పూర్తి చేయా లని అధికారులకు స్పష్టం చేశా రు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ యువరాజ్ మ ర్మాట్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, ఆర్డీఓ స్రవంతి, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకు లు ప్రభాకర్, వివిధ మండలా ల తహసీల్దార్లు, సర్వేయర్లు, క లెక్టరేట్ సూపరింటెండెంట్లు, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# ప్రభుత్వ పాఠశాల క్యాలెండర్ అందచేత

**జన్నారం, జనవరి 7 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని అక్కపెల్లి గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం రోజున 11 గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు, పాఠశాల పోషకుల నుండి గెలుపొందిన ముగ్గురు వార్డు సభ్యులకు మరియు వార్డుల నుండి పాఠశాల విద్యార్థులను పంపుతున్న వార్డు సభ్యులను సన్మానం చేసి అక్క పెల్లి గూడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన పలు కార్యక్రమాల చిత్రమాలికను సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల కుటుంబ సభ్యులతో కూడిన చిత్రాలను ముద్రించిన ఆ పాఠశాల క్యాలెండర్ ను అందజేశారు. ఈ సందర్భంగా పలు సర్పంచులు మాట్లాడుతూ జన్నారం మండలంలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్యాలెండర్ ను తయారు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని సర్పంచులు మరియు వార్డ్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్, కిష్టాపూర్ సర్పంచ్ వాసాలా నరేష్, బాదం పెల్లి సర్పంచ్ సామల విజయలక్ష్మ లక్ష్మరాజం, దేవునిగూడెం సర్పంచ్ రాంటెంకి రాజేష్, లోత్రొరే సర్పంచ్ అజ్మీర శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమాదేవి,ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం కరుణ, పనస మౌనిక, సుదీప, శిరీష తేజ, శ్రీలత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అక్కపల్లిగూడెంలో 11 గ్రామపంచాయతీలో సర్పంచులకు మరియు పాఠశాల పోషకుల నుండి గెలుపొందిన ముగ్గురి వార్డ్ మెంబర్స్‌కి మరియు వారి వారి వార్డుల నుండి పాఠశాలకి




విద్యార్థులను పంపుతున్న వార్డ్ మెంబర్స్‌కి ఈరోజు సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మానంలో భాగంగా పాఠశాలలో జరుగు వివిధ కార్యక్రమాల చిత్రమాలికను మరియు సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఫ్యామిలీతో కూడిన చిత్రాలను ముద్రించిన క్యాలెండర్ వారికి అందించడం జరిగింది ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తామని సర్పంచులు మరియు వార్డు మెంబర్లు హామీ ఇవ్వడం జరిగింది. రాబోయే కాలంలో ప్రభుత్వ పాఠశాలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పనలో తమ వంతు సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమలో పొనకల్ సర్పంచ్ శ్రీమతి శ్రీ, జక్కు సుష్మా భూమేష్ మరియు జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్, కిష్టాపూర్ సర్పంచ్ వాసలా నరేష్, బాదం పెల్లి సర్పంచ్ సామల విజయలక్ష్మ, లక్ష్మరాజం దేవునిగూడెం సర్పంచ్ రామ్ టైంకి రాజేష్, లో తొర్రే సర్పంచ్ అజ్మీర శంకర్ మరియు పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమాదేవి మరియు ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం కరుణ, పనస మౌనిక, సుదీప శిరీష తేజ శ్రీలత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆసిఫాబాద్ ప్రాంతమా?

- ప్రాంత ప్రజలపై ఎందుకింత కక్ష
- జిల్లాలో నాణ్యమైన విద్య అందని దక్షగా మిగిలిన వైన్యం
- నాటి నుండి నేటి వరకు ఈ ప్రాంత ప్రజల ప్రశ్నించే తత్వాన్ని కూని చేస్తున్న పెత్తందారీ వ్యవస్థ

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 07 ప్రజాజ్యోతి :** కొమరం భీం జిల్లా అంటేనే అడవుల కు నిలయం అందాల సెలయేరుల జల కలతో కలకలలాడే ప్రాంతం సహజ వనరుల సంపద కలిగిన ప్రాంతం నాడు ఈ ప్రాంతం పోరాటాలకు పురిటి గడ్డ ప్రశ్నించే తత్వం కలిగిన ప్రాంతం నేడు ప్రశ్నించడం అంటే ఏమిటో తెలి యని పరిస్థితికి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందనడంలో సందేహం లేదంటున్న స్థానికులు నాడు బానిస బతుకులకు చరమ గీతం పాడేందుకు మావా నాటే మావే రాజ్ మా ఊర్లో మా రాజ్యం పెత్తందారీ వ్యవస్థ పై తిరగబడ్డ ప్రాంతం జల్ జంగల్ జమీన్ మా నీళ్లు అడవి మా భూమి మాకు అంటూ పోరాడిన పురిగడ్డ అప్పటినుండి ఈ ప్రాంతంపై ఇప్పటివరకు ఆధిపత్య వ్యవస్థ అణచి వేస్తూ ప్రాంత ప్రజలకు అమాయకత్వాన్ని బానిసత్వాన్ని భయాన్ని కలిగిస్తూ రాజ్యమేలుతుందా ఆధిపత్య వ్యవస్థ ఈ ప్రాంత పేద విద్యార్థులకు నేటికీ కూడా సరైన నాణ్యమైన విద్య మౌలిక వసతులు లేక విద్యని అందు కోకుండానే కోల్పోతున్న విద్యార్థులు ఎందరో ఇక్కడ స్థానికంగా పనిచేస్తున్న కార్మికులకు న్యాయపరంగా వచ్చే వేతనాలు లేక ధర్నాలు దీక్షలు చేసే స్థితిలో కార్మికులు ఉండటం చాలా బాధాకరం ఈ ప్రాంత ఉన్నత అధికారులు ప్రాంత ప్రజల కోసం పనిచేయకుండా ఇక్కడి సహజ సంపదను దోచుకోవడం దోచుపెట్టడం దాచుకోవడానికి పనిచేస్తున్నారా అన్న సందేహం కలగక మానదు అంటున్న స్థానికులు ఒకపక్క పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించక పోగా పనిచేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వకపోగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోగా ఈ ప్రాంత సహజ సంపదను మాత్రం దోచుకోవడం మే పనిగా అధికారుల్లో అలవాటుగా మారేనా? అనే విధంగా మారిన పరిస్థితి జిల్లాలో హాస్టల్లో పనిచేస్తున్న అధికారుల పనితీరుపై పర్యవేక్షణ లేకపోవడం పర్యవేక్షణ అధికారులు పర్సంటేజ్ లకు అలవాటు పడ్డారన్న ఆరోపణలు లేకపోలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జిల్లాలో విద్యా వ్యవస్థ పై ఆయా హాస్టల్ పనితీరుపై ప్రత్యేక పరిశీలన చేపట్టి అవినీతి ఆరోపణలు విద్యార్థులకు విద్యనందించని వారిపై తక్షణమే చర్యలు చేపడుతూ ఈ ప్రాంత అమాయకత్వాన్ని పారదోలి అభివృద్ధి వైపు ఈ ప్రాంతాన్ని ముందుకు తీసుళ్లే ఉన్నతాధికారులను నియమించి జిల్లాలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానిక ప్రజలు ఇప్పటికైనా జిల్లాలో కొన్ని గ్రామపంచాయతీలకే సరైన రోడ్డు మార్గాలు లేకపోవడం వర్షాలు వస్తే అసలు జిల్లా కేంద్రానికి రాకపోకలు లేకపోవడం విడ్డూరం అభివృద్ధి అంటే కాగితాల్లో కాగితపు లెక్కల్లో ఉండటమా జిల్లా అభివృద్ధి ఈ ప్రాంతంలో ఉపాధి లేక అల్లాడిపోతున్న అమాయక ప్రజలు ఇక్కడ కొద్దిపాటి ఉపాధి కర్మాగారాల్లో వేరే రాష్ట్రాల కార్మికులు ఉపాధి పొందుతూ తమ జీవితాలను వెల్లదీస్తున్న వైనం ఈ ప్రాంత ప్రజల కోసం ప్రత్యేక ఉపాధి కర్మాగారాలను నెలకొల్పి పేద ప్రజలకు కార్మికులకు ఉపాధి అందే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది నాడు ఈ ప్రాంతంలో రెండు మూడేసి ఫ్యాక్టరీలు నడిచేవి ఇప్పుడు ఒకటి రెండు కూడా నడవడమే గగనంగా మారిన వైనం పొట్టకూటి కోసం ఉపాధి లేక ఉన్నదాంట్లోనే సరిపెట్టుకుంటున్న పరిస్థితి ఉన్నత చదువులు చదవలేని పరిస్థితి అందులోను అవినీతి జిల్లాలో పెద్ద మొత్తంలో అవినీతి అధికారులు అవినీతి చేసినట్లు అధికారిపై సాక్షత్తు చట్టసభల్లో చర్చించడం అంటే మామూలు కాదు అవినీతి మయం పెద్ద మొత్తంలో అవినీతిమయం జిల్లాలో పేర్కొ పోయింది అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్యవేక్షంచి అవినీతి అధికారులను తొలగించి న్యాయంగా ధర్మంగా ప్రజా సేవ భావంతో పైసల కోసమే కాకుండా ఎంతోకొంత ప్రజాసేవలో భాగంగా పనిచేసే అధికారులకు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా అభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు.

## బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజా జ్యోతి) :** రైతు సమస్యల ముందు ఎ లాంటి పదవులు ముఖ్యం కా దని, స్థానిక ఎమ్మెల్యే రైతుల పక్షన అసెంబ్లీలో నిరసన చే యాల్సిందిపోయి పదవులను అనుభవించడం సిగ్గుచేటు అ ని మాజీ మంత్రి జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా లో రైతుల ఎదుర్కొంటున్న స మస్యలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆదిలా బాద్ బంద్ సంపూర్ణ మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మాజీ మంత్రి జోగు రామన్న అభినందనలతో పాటు కృత జ్ఞతలు తెలిపారు. ఛాంబర్ ఆ ఫ్ కామర్స్ అధ్యక్షుడు మటోలి యా, కందుల రవీందర్, ప్రసా ద్ జగదీష్ లకు అభినందనలు తెలిపారు. అలాగే పాటు పూ ట గడవదని తెలిసినా కూడా రైతు సంక్షమాన్ని కోరుతూ స్వ చ్ఛందంగా బంద్ లో పాల్గొన్న ప్రతి కార్మిక సోదరులకు కృత జ్ఞతలు తెలిపారు. బుధవారం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన స మావేశం లో ఏర్పాటు బంద్ విజయ వంతం పై జోగు రా మన్న స్పందిస్తూ పలు విష యాలను వెల్లడించారు. జోగు రామన్న మాట్లాడుతూ జిల్లా బంద్ లో రైతు సంక్షమాన్ని ప్ర తి ఒక్కరూ ముందుకొచ్చి బంద్ ను విజయవంతం చేసిన ప్పటికిని, స్థానిక ఎమ్మెల్యే,ఎం పీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనువిప్పు కలగడం లేదని ఆ వేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వాలపై ఒత్తిడి పెంచడంలో కనీస బాధ్యతను చూపలేక వి ఫలమయ్యారన్నారు. స్థానిక ఎమ్మెల్యే అనాలోచిత మాట లు రైతుల ఆత్మహత్యలకు కా రణమయ్యాయి అని అన్నా రు. రంగు మారిన పంటను కొ నఅబశ్రీశ్రీకపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదు రవుతున్నా యని, కనీసం ఇప్పటివరకు పంట బీమా అందేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. రైతు సమస్యల లేమిలో, రైతు బం ధు, యూరియా కొరత, కపాస్ కిసాన్ యాప్, రైతుల పాలిట శాపంగా మారుతున్నాయని అన్నరు. జిల్లా కలెక్టర్ రైతుల సమస్యలను దృష్టిలో పెట్టు కొ ని కనీస బాధ్యతగా వ్యవహరి స్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ఒక పక్క రైతుల పక్షన బిఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాల తో, అరెస్టులతో రైతుకు మద్ద తుగా నిలుస్తే నిమ్మకు నీరెత్తి నట్టు స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతుల పక్షన అసెంబ్లీ లో నిరసన వ్యక్తం చేపట్టాల్సిన బాధ్యతను వ్యవహరించక పో వడం పై రైతుల సమస్య ముం దు ఎమ్మెల్యే పదవి ముఖ్యం కాదని, వారి పక్షన అండగా ని లవాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు అజ య్, యాసం నర్సింగరావు , ప్ర హ్లాద్, బుట్టి శివ, పరమేశ్వర్, కుమ్ర రాజు, దమ్మపాల్, కొండ గణేష్, నవాతే శ్రీనివాస్, సంజ య్, షాదుల్లా, వెంకట్ రెడ్డి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మార్లవాయి ప్రగతికి పచ్చ జెండా

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కృషి ఫలితంగామార్లవాయి అభివృద్ధికి మార్గం సుగమం



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజాజ్యోతి) :** మారుమూరా ఆదివాసి గిరిజన గ్రామం మార్లవాయి ప్రగతికి పచ్చ జెండా లభించింది కృషి ఫలితంగా మార్ల వాయి 50వదికి మార్గం సుగమమైంది. ఆదివాసి గిరిజ నుల స్థితి గతులపై పరిశోధనలు చేసిన ప్రొఫెసర్ హై మాండ్ డార్ఫ్, బెట్టి ఎలిజబెత్‌లని వాస ప్రాంతమైన మార్ల వాయిని అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చా ర్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల జిల్లా పర్యటన చేసిన నేపథ్యంలో ఆయనకు మార్ల వాయిని తీసుళ్లి అక్కడి పరి స్థితులను మంత్రికి ఎమ్మెల్యే బొజ్జు వివరించారు. రాత్రి మం త్రి, ఎమ్మెల్యే అక్కడే బస చేశా రు. గత ప్రభుత్వ హాయంలో ని ర్లక్ష్యనికి గురైన మార్లవాయి దశను మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జు మంత్రికి విజ్ఞప్తి చేయడంతో సమస్యలను ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి దృష్టికి మంత్రి ఎమ్మెల్యే తీసుళ్లారు. దీనికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి మార్లవాయి అభివృద్ధికి రూ.91 లక్షలు మంజూరు చేస్తూ జిఓ కాపీని మంత్రి శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌కి అంద చేశారు. వీటితో ప్రొఫెసర్ హై మాండ్ డార్ఫ్,బెట్టి ఎలజబేత్‌ల కాంస్య విగ్రహాల ప్రతిష్టాపన, స్మృతి వనంను ఏర్పాటు చేయనున్నారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యనికి గురైన చరిత్రాత్మక గ్రామం మార్గవాయికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కృషి, మంత్రి జూప ల్లి చూపిన చొరవ సీఎం సహ కారంతో మార్లవాయి ప్రగతి ప థంలో దూసుకు పోనుంది. ప్ర భుత్వం స్పందించి నిధులు మంజూరు చేసిన సందర్భంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, సీఎం రే వంత్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి సబ్ ప్లాన్ మంజూరుకై తహసీల్దార్‌కు వినతి పత్రం..

కర్జెల్లి సర్పంచ్ చౌదరి నారాయణ, ధోనిబాపు ఆధ్వర్యంలో..



**చింతలమానేపల్లి, జనవరి 07,(ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలకేంద్రంలో బీసీ క్యాస్ట్ సబ్ ప్లాన్ మంజూరు కొరకు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులకు నివేదిక అందజేస్తామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కర్జెల్లి సర్పంచ్ చౌదరి నారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీ శైలం, అడ్వలా పెంటయ్య, పురుషోత్తమాచారి. అడపా జనార్దన్. పు జారి ఓమ్‌,. రవి,తిరుపతి,బ్రహ్మయ్య. డోకే లాంచు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్ ఇరుకుల మంగకు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చిన ఇరుకుల మంగ అక్కను బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, ఖమన గ్రామ ఉపసర్పంచ్ లోబడే లహుకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోబడే లహుకుమార్ మాట్లాడుతూ, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇరుకుల మంగ అక్క ఎన్నిక కావడం హర్షణీయమని అన్నారు. రైతుల సంక్షమం, మార్కెట్ వ్యవస్థ అభివృద్ధి కోసం ఆమె సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షంచారు. అలాగే బీసీ వర్గాల అభివృద్ధికి ఆమె నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇరుకుల మంగ అక్క మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు, గ్రామ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## జన్నారంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు



**జన్నారం, జనవరి 7 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని పలు బేకరీ లు,రెస్టారెంట్ లలో,హోటళ్లలో బుధవారం రోజున ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసు రామ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలం చెల్లిన వస్తువులను అమ్మకూడదని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కాలం చెల్లిన వస్తువులను అమ్మిన, నాణ్యత ప్రమాణాలు పాటించకపోయిన అట్టి హోటల్లు, రెస్టారెంట్లు, బేకరీలపై జరిమానాలు విధించడమే కాకుండా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా అధికారులు

**గద్వాల జనవరి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ జన్మదినము మరియు జిల్లా కలెక్టర్ గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోవడాన్ని





సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి,పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసనసభ్యులు కలెక్టర్ కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యంతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అంతకుముందు ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ బి.యం సంతోష్ కి అదనపు కలెక్టర్ లక్ష్మనారాయణ,జిల్లా అధికారులు, తహసీల్దార్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు కలెక్టర్ కు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా అందరికి జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

## అనధికార ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

### మహబూబ్‌నగర్‌లో స్పెషల్ డ్రైవ్, పత్రాలు లేని వాహనాలు సీజ్

### ఫిబ్రవరి 1 నుంచి మళ్లీ కఠిన తనిఖీలు

### అవసరమైన పత్రాలకు గడువు జనవరి 31 వరకు

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ పట్టణంలో అనధికార ఆటోలపై ట్రాఫిక్ విభాగం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీ.ఐ ఎం. భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పట్టణ పరిధిలో విస్తృత తనిఖీలు



జరిపారు. డ్రైవ్ సందర్భంగా పోలీస్ స్టేషన్ నంబర్లు లేని ఆటోలపై నంబర్లు చేర్పించడం, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి తప్పనిసరి పత్రాలు లేని ఆటోలను సీజ్ చేయడం జరిగింది. నిబంధనలు పాటించని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ట్రాఫిక్ విభాగం తెలిపింది. ఆటో డ్రైవర్లు మరియు ఆటో యూనియన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు అవసరమైన పత్రాలు సరి చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 నుండి పట్టణంలో మళ్లీ కఠిన తనిఖీలు చేపడతామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని ట్రాఫిక్ విభాగం సూచించింది.

## సంక్రాంతి రద్దీ దృష్ట్యా బాలానగర్ ఫ్లైఓవర్ పనుల పరిశీలన, ముందస్తు ట్రాఫిక్ చర్యలు

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రాజధాని మరియు వివిధ జిల్లాల నుండి



స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉండనున్న నేపథ్యంలో, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి నేషనల్ హైవే 44 పరిధిలోని బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.
బాలానగర్ వద్ద కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనుల కారణంగా పండగ రోజుల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నేషనల్ హైవే అథరిటీ అధికారులు మరియు కాంట్రాక్టర్లకు సూచనలు జారీ చేశారు. పనులను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన ప్రదేశాలలో స్పష్టమైన దిశా సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. తదుపరి రాజాపూర్ ప్రాంతంలో కూడా ట్రాఫిక్ ప్రవాహం సజావుగా కొనసాగేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, పండగ సమయంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు, ఫ్లైఓవర్ కాంట్రాక్టర్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, రాజాపూర్ ఎస్ఐ శివానందం తో పాటు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే లక్ష్యం,చైనా మంజాపై అయిజ పోలీసుల ఉక్కుపాదం

**అయిజ జనవరి 07(ప్రజా జ్యోతి):**
పండుగ వేళ ప్రాణాంతకంగా మారుతున్న చైనా మాంజా.అయిజ పట్టణంలో పోలీసుల కఠిన తనిఖీలు నిర్వహిస్తున్నారు.ప్రజల, జంతువుల,పక్షుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిషేధిత చైనా మాంజా వినియోగం, అమ్మకాలపై జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశించారు.ఈ ఆదేశాల మేరకు అయిజ పట్టణంలో పోలీస్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గాలి పతంగుల విక్రయానికి సంబంధించి,అయిజ పట్టణ పరిధిలోని వివిధ దుకాణాలలో అయిజ ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.ఈ



సందర్భంగా నిషేధిత చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అన్న అంశంపై ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ తనిఖీల సందర్భంగా ట్రైనింగ్ ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ,చైనా మాంజా అత్యంత ప్రమాదకరమైనదని,దీని వలన ద్విచక్ర వాహనదారులు, పాదచారులు,పిల్లలు, పశుపక్షదులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు. అందుకే ప్రభుత్వం చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించిందని తెలిపారు.నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా చైనా మాంజాను అమ్మినా లేదా వినియోగించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పండుగ వేళ ప్రజలంతా ఆనందంగా,సురక్షతంగా సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని,ముఖ్యంగా పిల్లలను



చైనా మాంజాకు దూరంగా ఉంచాలని పోలీసులు సూచించారు.గాలి పతంగులు ఎగరేసే సమయంలో సురక్షతమైన దారాలనే ఉపయోగించాలని కోరారు.అయిజ పట్టణంలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా అమ్మకాలు లేదా వినియోగం జరుగుతున్నట్టు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని తెలిపారు.సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ట్రైనింగ్ ఎస్సై కిరణ్ కుమార్, కానిస్టేబుళ్లు ఆకాష్,రవి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## డిజిటల్ స్టడీ మెటీరియల్స్ సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించండి

### విద్యాభివృద్ధే సమాజాభివృద్ధికి పునాది : జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
పదవ తరగతి విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణతో చదివి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిష్మాత్మక ఐఐటి వంటి ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించగలుగుతారని ఆయన వెల్లడించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ గ్రామీణ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కోటకదిర, మణికొండ, రాంచంద్రాపూర్, కోడూరు, గాజులపేట, ధర్మాపూర్, ఫత్తేపూర్ గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు "ఆత్మీయ కానుక"గా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎలాంటి వెనుకంజ వేయాల్సిన అవసరం లేదని, సరైన మార్గదర్శకత్వం మరియు నిరంతర సాధన ఉంటే గొప్ప ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధునిక డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి రావడం వల్ల పదవ తరగతి ఫైనల్ పరీక్షలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ స్టడీ మెటీరియల్స్‌ను సమర్థవంతంగా వినియోగించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆత్మీయ కానుకగా ఈ సదుపాయం కల్పించినందుకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యాభివృద్ధే సమాజాభివృద్ధికి పునాది అని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లు జగదీశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, నర్సింహులు, రాజు గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రాములు, రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ ఐ సి.హెచ్.శ్రీకాంత్

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 07:**
గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఆర్. విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు బుధవారం రోజున గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను



సందర్శించారు.
పోలీస్ స్టేషన్ పనితీరు నిర్మాణ విధానం పోలీసుల విధులపై విద్యార్థులలో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఆర్.విద్యానికేతన్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరుపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం జరిగింది.గద్వాల రూరల్ ఎస్.ఐ.శ్రీకాంత్ విద్యార్థులతో మాట్లాడుతూ..పోలీస్ శాఖ నిర్వర్తించే విధులు, ప్రజలకు అందించే సేవలపై సమగ్రంగా వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్100 సేవల వినియోగం పోలీస్ స్టేషన్‌లో వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం ఎలా చేరుతుందో జనరల్ డైరీ నిర్వహణ ఎఫ్ఐఆర్ నమోదు విధానం ఎక్కువగా నమోదయ్యే కేసుల స్వరూపం పోలీస్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు.అలాగే పోలీస్ స్టేషన్‌లో అమలులో ఉన్న 5ఎస్ విధానం కార్యాలయ ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహించే పద్ధతి గురించి వివరించారు.
ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులను అప్రమత్తం చేస్తూ సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో వివరించారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 లేదా డయల్100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.తమ చుట్టుపక్కల ఉన్నవారు సైబర్ నేరాల బారిన పడితే కూడా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ వల్ల కలిగే నష్టాలు అపరిచిత వ్యక్తుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సెల్‌ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.చిన్న వయసు నుంచే చదువుపై శ్రద్ధ పెట్టి క్రమశిక్షణతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ప్రత్యేకంగా విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని అవి భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గద్వాల రూరల్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్పొరేటర్ టిక్కెట్లకు 376 దరఖాస్తులు

### - డివిజన్లలో పర్యటనకు డీసీసీ టీమ్‌ల ఏర్పాటు

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
కార్పొరేషన్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై పోటా పోటీ నెలకొంది. కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు సంబంధించి పోటీ చేయాలనుకునే ఆశావహులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు సమర్పించారు. ఈనెల 5న పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డివిజన్ల వారీగా




వ్యక్తిగత వివరాలతో దరఖాస్తులు అందజేయాలని డీసీసీ అధ్యక్షులు సూచించగా, చివరి రోజైన బుధవారం సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 376 దరఖాస్తులు అందినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.
డివిజన్ వారీగా అభ్యర్థుల పరిశీలన, గ్రౌండ్ స్థాయి పరిస్థితుల అంచనాకు డీసీసీ ప్రత్యేక పర్యటన బృందాలను ఏర్పాటు చేసింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈ టీమ్‌లు 1 నుంచి 12 డివిజన్లకు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో, 18 నుంచి 24 డివిజన్లకు ఆనంద్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ తదితరుల ఆధ్వర్యంలో, 25 నుంచి 30 డివిజన్లకు వినోద్ కుమార్, అమరేందర్ రాజు, బి.అనితతో కూడిన బృందంగా, 37 నుంచి 48 డివిజన్లకు ఎం.సురేందర్ రెడ్డి, చంద్రకుమార్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాములు యాదవ్ తదితరులు, 48 నుంచి 60 డివిజన్లకు రాజేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అఖ్తర్, వసంతతో కూడిన టీమ్‌గా కట్టుదిట్టంగా విభజించారు. ఈ బృందాలు నేటి నుంచి 13వ తేదీ వరకు తమ తమ డివిజన్లలో పర్యటించనున్నాయి. బూత్ స్థాయి కమిటీలు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ పరిస్థితి, స్థానిక సమీకరణాలు, అభ్యర్థుల సామర్థ్యం, గెలుపు అవకాశాలపై సమగ్రమైన సమీక్ష చేపట్టనున్నాయి. పర్యటనల అనంతరం ప్రతి డివిజన్‌కు సంబంధించిన నివేదికను డీసీసీకి సమర్పించనున్నట్లు సమాచారం. పార్టీ అభ్యర్థుల ఎంపికకు ఈ నివేదికలు కీలకంగా మారనున్నాయి.

## ఈ నెల 8న పాలమూరు యూనివర్సిటీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

**మహబూబ్‌నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
పాలమూరు యూనివర్సిటీలో ఈ నెల 8న గురువారం క్యాంపస్ ప్లేస్‌మెంట్



డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పీయూ ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ డా. ఎస్. ఎన్. అర్జున్ కుమార్ తెలిపారు. కే12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మరియు మహబూబ్ నగర్ బ్రాంచ్‌లలో పీఆర్‌వోలు, పీఆర్ఎం ఖాళీల భర్తీ కోసం ఈ ప్రాంగణ ఎంపికలు చేపడుతున్నట్లు వివరించారు. ఎంబీఏ, ఎంసీఏ పూర్తి చేసిన విద్యార్థుల సౌలభ్యం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రొబేషన్ వ్యవధిలోనే నెలకు రూ. 18 వేల వేతనం పాటు ప్రోత్సాహకాలును అందజేస్తారని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ రెజ్యూమే, విద్యార్హత సర్టిఫిట్లు మరియు అవసరమైన పత్రాలతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్‌ఫోన్ నంబర్ 9849445877 ను సంప్రదించాలని ప్లేస్‌మెంట్ సెల్ అధికారులు సూచించారు.

## ఈవీఎం ల భద్రత అత్యంత కీలకం

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, 07 జనవరి(ప్రజా జ్యోతి);**
ఈవీఎం ల భద్రత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెలా నిర్వహిస్తున్న ఈవీఎం గోదాం తనిఖీల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను పరిశీలించారు.ఈ తనఖీలో గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలు,వాటి భద్రతకు ఏర్పాటు చేసిన పటిష్టమైన ఏర్పాట్లు, సీసీ మెరాల పనితీరు,అలారం వ్యవస్థ,లాక్స్, సీల్స్ సాంకేతిక అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని గోదాం పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉండేలా చూడాలని,సీసీ మెరాల పని తీరును తనిఖీలు నిర్వహించి ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలన్నారు. గోదాములో ప్రవేశ నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ,రిజిస్టర్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ రవికుమార్,సిబ్బంది,రాజకీయ పార్టీ ప్రతినిధులు ఉన్నారు.

## పత్తిపాక వాసి కందగట్ల గణేష్‌కు వివేకానంద జాతీయ ఇన్స్పిరేషన్-2026 అవార్డు



**శాయంపేట జనవరి 7 ప్రజాజ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామవాసి కందగట్ల గణేష్ గత మూడు దశాబ్దాలుగా ఆంగ్ల బోధనతో పాటు, పలు సామాజిక కార్యక్రమాలు మరియు విస్తరణ ఉపన్యాసాలు చేసి ఎంతోమంది విద్యార్థులకు విషయ జ్ఞానంతో పాటు జీవిత పాఠాలు బోధించి ప్రేరణగా నిలిచారు. దీంతో గణేష్ చేసిన ఈ సేవకు గాను తమిళనాడు రాష్ట్రంలోని ఇండియన్ ఫోరం వారు వివేకానంద నేషనల్ ఇన్స్పిరేషన్ 2026 అవార్డు ప్రకటించారు. ఈ అవార్డు తను పనిచేస్తున్న వెల్దిలోని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకుర్తి శ్రీధర్ ద్వారా అందుకోవడం జరిగింది. గతంలో కూడా గణేష్ అనేక అవార్డ్స్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. తనకు ఎప్పుడు బాసటగా నిలుస్తూ, ప్రోత్సహిస్తున్న ఉన్న ప్రిన్సిపాల్ కి, తన తోటి ఉపాధ్యాయులకి మరియు కుటుంబ సభ్యులకి ఈ అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

### అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత సమీక్ష





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 07, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం హనుమకొండకు చేరుకున్నారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానానికి ఉదయం 11.28 గంటలకు హెలికాప్టర్ ద్వారా వచ్చిన మంత్రికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, అధికారుల ఆత్మీయ స్వాగతం మంత్రిని మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతించారు.

**ఐడీఓసీలో సమీక్ష సమావేశం :** ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి వాహనంలో మంత్రి హనుమకొండ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐడీఓసీ)కు చేరుకున్నారు. అక్కడ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, 2 బీహెచ్‌కే గృహాలు, భూ భారతి, యూరియా సరఫరా, ధాన్య సేకరణ, ఎయిర్‌పోర్టు అభివృద్ధి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్,భద్రకాళి మాడవీధులు,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,వరద నివారణ పనులు వంటి కీలక అంశాలపై మంత్రి సమీక్షించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే.ఆర్.నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ పీడీ వి.పి. గౌతం, ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

### రాష్ట్ర స్థాయి 6వ గిరిజన సంక్షేమ క్రీడా పోటీలు ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క







**ఏటూర్ నాగారం జనవరి 7 ప్రజా జ్యోతి :** విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని,ఆదివాసీ గిరిజన విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యతను ప్రోత్సహించడం, ప్రతిభావంతులను గుర్తించడం, రాష్ట్ర స్థాయిలో అవకాశాలు కల్పించడమే 6వ రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ క్రీడా పోటీలు నిర్వహించే ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన కమిషన్ ఆధ్వర్యంలో ఐటిడిఏ ఏటూరునాగారం మండల కేంద్రంలోనీ జంబోరి మైదానంలో బుదవారం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంబించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు, గిరిజన క్రీడాకారుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని వారి ఎదుగుదలకు, అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడా పోటీలు ములుగు జిల్లాలో నిర్వహించడం చాలా గర్వకారణం అని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆటపాటలతో పాటు చదువు లో కూడా ప్రతిభ కనబరచాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యాలయాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మంచి ఫలితాలతో ముందుకు సాగుతున్నారని అదేవిధంగా రాబోయే టెన్త్ ఇంటర్ వార్షిక పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉండేలా చదవాలని సూచించారు. విద్యార్థి దశలోనే శరీర దృఢత్వం అలవర్చుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు శ్రమదానం చేయడం, ఇతరులకు సహాయం చేయడం వంటి మంచి లక్షణాలు నేర్చుకోవాలని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్, టెలివిజన్ కు ఆకర్షితులైన పిల్లలు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వసతి గృహాలలో ఉండే పిల్లలు ప్రతిరోజు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ చదువుకోవాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటమి సహజమని క్రీడలు స్నేహ పూర్వకంగా జరగాలని ఓడిపోయిన విద్యార్థులు తమలోపాలను తెలుసుకుంటూ రాబోయే క్రీడల్లో గెలుపు సాధించే విధంగా శ్రమించాలని , గెలుపొందిన విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని స్పష్టం చేశారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, గురువులను గౌరవించడం, పెద్దలను సంస్కారంతో మర్యాదపూర్వకంగా నమస్కారం అంటూ సంబోధించాలని, మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గిరిజన క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత రోస్టర్ విధానంలో విద్య ఉద్యోగ విషయంలో మాలలకు తీవ్ర అన్యాయం

### – జాతీయ తెలంగాణ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరె రమేష్



**ఏటూర్ నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :** ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత... రోస్టర్ విధానంలో విద్యా ,ఉద్యోగ విషయంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా ఉప అధ్యక్షులు కొమిరె రమేష్ అన్నారు. మాలలకు జరుగుతున్న అన్యాయం గురించి. రోస్టర్ విధానంలో మార్పులు చేయాలని.... అసెంబ్లీలో మాట్లాడిన మాల ముద్దుబిడ్డ, మాల టైగర్, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కీ ధన్యవాదములు తెలిపారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమురె రమేష్ మాట్లాడుతూ మన మాల ఎమ్మెల్యే.లు ఎమ్మెల్సీ లు మన మంత్రులు ఎందుకు ఎస్సీ వర్గీకరణశాన్ని వారు చట్టసభల్లో మాట్లాడలేకపోతున్నారు అలాగే వర్గీకరణ మొత్తం అయిపోయిది .చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం.. మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి ఉంటారు స్పీకర్ ఉంటారు మంత్రులు మనవాళ్లు ఉంటారు ఎస్సీల వర్గీకరణ అయిపోయింది మన మాల జాతికి ఇంత అన్యాయం జరుగుతుంటే వారు మాత్రం వారి పిల్లలకు తరతరాల ఆస్తులు సంపాదించు ఉంటారు. మంత్రివర్గంలో మన తెలంగాణ ప్రభుత్వంలో మన మాల నాయకులే మెజార్టీగా ఉన్నప్పుడే ఈ విధంగా జరిగింది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మనకు జరుగుతున్న అన్యాయంపై గ్రామ స్థాయి నుండి ఉద్యమాలు ఉధృతం చేయాలని అన్నారు.

## ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాల నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో



**వర్ధన్నపేట జనవరి 7, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామ సర్పంచ్ మన్నూరు శారదా సోము అందిస్తున్న సహకారం అభినందనీయమని వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ శారదా సోము ని శాలువతో సత్కరించారు. ల్యాబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోసం సర్పంచ్ శారదా సోము ప్రత్యేకంగా రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రంగయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల మనుగడకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ల్యాబర్తి పాఠశాల బలోపేతానికి సర్పంచ్ శారదా సోము గారు చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు గ్రామ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా సర్పంచ్ గారు చొరవ తీసుకోవాలని డీఈవో సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న వసతులు, నాణ్యమైన విద్యపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబర్తి ఉప సర్పంచ్ గంగరాజు, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు హరిలాల్, వెంకటస్వామి, నాగరాజు, రఘువీర్, శివకుమార్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న మంత్రి సీతక్క

### – కోడలును స్వయంగా పంపి ఆర్థిక సాయం అందజేత

**ఏటూర్ నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :** తెలంగాణ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా ఏటూరునాగారం మండఅబశ్రీశ్రీలం ముళ్లకట్ట రాంపూర్ గ్రామానికి చెందినఅబశ్రీశ్రీ కాంగ్రెస్ కార్యకర్త ఈసం ఇందిర తల్లి ఈసం బుచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క బాధితులతో ఫోన్ లో మాట్లాడారు. అనంతరం తన పీఏ ను హనుమకొండ లోని మాక్స్ కేర్ హాస్పిటల్ కి పంపి డాక్టర్స్ తో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కాగా మంత్రి సీతక్క బుధవారం ఉదయం తన కోడలు కూసుమంజలిని మాక్స్ కేర్ ఆస్పత్రికి పంపి బాధితులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని మంత్రి బాధితులతో తెలిపారు.

## సంవత్సరికం కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం అందజేత



**ఏటూర్ నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని 3వ వార్డు కి చెందిన చింతలపల్లి రాములు స్వర్గీయులు కావడంతో నేడు బుధవారం నిర్వహించనున్న సంవత్సరికం కార్యక్రమం విజయవంతంగా జరగాలనే ఉద్దేశంతో మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు. ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం వారి కుటుంబాన్ని పరామర్శించి చింతపెల్లి నాగమణి. కుమారులు విక్రమ్.మురళిలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులకు నగదు రూపంలో సహకారం అందించి, సంప్రదాయాలుఉసంస్కృతిని కాపాడే ఇలాంటి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దగ్గరగా ఉంటూ, సామాజికఉసాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడం తమ బాధ్యతగా భావిస్తోందని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యతను, సంప్రదాయ విలువలను బలోపేతం చేసే కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందుకున్న కార్యక్రమ నిర్వాహకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతో సంవత్సరికం కార్యక్రమం మరింత ఘనంగా నిర్వహించగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మ్యుకర లాలయ్య, వావిలాల నరసింహారావు.వావిలాల చిన్న ఎల్లయ్య.వార్డు సభ్యులు ఉమాగాని రమేష్.పొలబోయిన గోపాల్. వావిలాల సాంబశివరావు. గంపల శివకుమార్. తడక సుమన్. కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 07,(ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో బుధవారం రోజున రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో 30 మంది టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయబడినాయి. ఈ కీట్లను రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి "టిబి ముక్త్ భారత్ అభియాను కార్యక్రమంలో భాగంగా పౌష్టకఆహారం, కోడిగుడ్లు మరియు అవసరమైన సరుకులతో కూడిన న్యూట్రిషన్ కిట్లను హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున ఉచితంగా అందచేశామని తెలిపారు.భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జీవితకాల సభ్యుల జాబితా ప్రిపరేషన్ అయి ఉంది. తేదీ 06.01.2026 రోజు నుండి 06.02.2026 రోజు వరకు రెడ్ క్రాస్ భవన్, సుబేదారి, హనుమకొండ యందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలలో లోపు అందుబాటులో ఉంటుంది. జీవితకాల సభ్యుల జాబితా లోని మీ పేర్లు తప్పు, ఒప్పులు సరిచేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా పాలకవర్గం కోరారు. ఏమైనా సందేహాలు ఉన్నచో ఆఫీస్ 83670 56765 సెల్ నెంబర్ లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డా. మాగంటి శేషు మాధవ్, టిబి విభాగం సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాలలో బాకీ కార్డుల పంపిణీ

### – ప్రభుత్వం అన్ని వర్గాలకు బాకీ పడింది – బిఆర్ఎస్ నేతల విమర్శ





**పరకాల, జనవరి 07, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని 12వ వార్డులో బుధవారం బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజలకు ఎంత మేర బాకీ పడిందో వివరించుతూ బాకీ కార్డులను పంచారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.60 వేల బాకీ ఉందని, వృద్ధులు, వితంతువులకు రూ.50 వేల చొప్పున బాకీ ఉన్నట్లు తెలిపారు. అలాగే వికలాంగులకు రూ.70 వేల బాకీ, రైతులకు ప్రతి ఎకరాకు రూ.20 వేల మేర బాకీ పడిందన్నారు. రుణమాఫీ బాకీలు ఇంకా పూర్తిగా అమలు కాలేదని, ప్రతి విద్యార్థికి స్కూటీ బాకీ ఉందని పేర్కొన్నారు. ఇలా ప్రతి వర్గానికి ఈ ప్రభుత్వం బాకీ పడిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంటా కళావతి, బాలాజీ కోటి, దంచానల గణేష్, కుంటామల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే 12వ వార్డు ఇన్‌చార్జి, దామెర బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గండు రామకృష్ణ (రాము), చింతం రాజేష్, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు సన్మానం

### – మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించారు
### – మహిళలతోనే రాష్ట్రం గ్రామాల అభివృద్ధి
### – ఇంద్రానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్



**ఎల్కతుర్తి జనవరి 07 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం ఇంద్రానగర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలను గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ శాల్వాలతో సన్మానించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన సాతూరి ప్రవళిక, గంగారపు రవళి, కడారి నవ్య శ్రీ, కడారి నవ్య, దాసరపు మరియాలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని మహిళలను ప్రోత్సహించడం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ తో పాటు ఉప సర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు కడారి సుధాకర్, నక్క రాకేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి గబ్బెట స్వామి, వివో అధ్యక్షురాలు గొర్రె శ్రీలత, వివో ఏ తాడూరి సుమలత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి పరామర్శ



**దామెర, జనవరి 07 (ప్రజాజ్యోతి) :** ఇటీవల అనారోగ్య కారణాలతో స్వర్గస్తురాలైన పోలెపాక సరోజన కుటుంబాన్ని బండి సుష్మ సతీష్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా వెళ్లి పరామర్శించారు. సరోజన కుమారులు కోమల, కుమారస్వామి, చేరాలు గార్లకు సానుభూతి తెలుపుతూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సహకారంగా 50 కిలోల బియ్యం అందజేశారు. మానవతా దృక్పథంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పోలెపాక రమేష్, పవన్, భువన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బండి సుష్మ సతీష్ ముదిరాజ్ యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు హాజరయ్యారు.

## బీసీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే అమలు చేయాలి

### – టిఆర్‌పి మండల అధ్యక్షుడు అల్లెపు ప్రశాంత్



**ఎల్కతుర్తి జనవరి 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాజ్యాధికారం పార్టీ సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు బుధవారం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు అల్లెపు ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ మండల అధ్యక్షుడు అల్లెపు ప్రశాంత్ మాట్లాడుతూ, బీసీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తప్పు ద్రోవ పట్టిస్తున్నది ఆరోపించారు. బీసీ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల బీసీ వర్గాలు అభివృద్ధిలో తీవ్రంగా వెనుకబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బీసీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో కేటాయించి బీసీల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిర్వహించి, బీసీల హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి తిరుపతి, రమేష్, చందు, రత్నాకర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చైనా మాంజాను నిషేధించాలి

### – ప్రగతిశీల యువజన సంఘం

భూదాన్ పోచంపల్లి, జనవరి 7 (ప్రజాజ్యోతి)

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం వల్ల ప్రజలు, పక్షులు, వన్యప్రాణులకు ముప్పు ఏర్పడుతోందని



ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణంలో శివరాం జనరల్ స్టోర్‌లో చైనా మాంజా విక్రయాలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చైనా మాంజా అమ్మే దుకాణాలను సీజ్ చేసి, యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల్ల నరసింహ, కొత్త బాబు యాదవ్, నోముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

### సర్వారం గ్రామ యువకుల సేవా కార్యక్రమం

**గరిడేపల్లి, జనవరి 07(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన యువకులు మానవత్వా నికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.గ్రామంలో



మరణించిన నిరుపేద కుటుంబాలకు ఖననానికి అవసరమైన గడ్డపారలు 2,పారలు 2,కొడవళ్ళు 2,టెంకలు 2,గొడ్డలి వస్తువులను స్వచ్ఛందంగా గ్రామ పంచాయితీ సర్పంచ్,చింతకాయల వినోద నాగేశ్వరరావు, కార్యదర్శి, సిబ్బంది కి అందజేస్తూ గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.తమ స్వంత ఖర్చులతో ఖననానికి అవసరమైన వస్తువులను సమకూ ర్చి బాధిత కుటుంబాలకు అందించ డం ద్వారా యువకులు సామాజిక బాధ్యతను చాటుకున్నారు.అందిం చిన యువకులు పేరుపంగు వెంకన్న,ఆవుల మహేష్,జగిని వీరస్వామి,బరిగెల సతీష్ ల వారి సేవా దృక్పదాన్ని గ్రామస్థుల ప్రశంసలను అందుకున్నారు.ఈ సేవా కార్యక్రమం మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందని,యువత ఇలాంటి కార్యక్రమాల్లో ముందుకు రావాలని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గరిడేపల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ,మంత్రిగారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం



ప్రవేశపెడుతున్న సంక్షమ పథకాలను గడపగడపకు తీస్కుళ్లి ప్రజలకు చేరువ చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడికాటి నరసయ్య, మాజీ ఎంపీటీసీ సందీప్,గుండు అశోక్,పేరా బోయిన వెంకటేశ్వర్లు, లింగేశ్వరరావు,ప్రముఖ నాయకు లు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటితో తుంగతుర్తి పంటలకు జీవం

### బయ్యన్న వాగు స్టేజ్‌ఉ2 ద్వారా నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, జనవరి 7,(ప్రజా జ్యోతి):**

ఎస్సార్ఎస్పీ జలాలు రావడం తో తుంగతుర్తి నియోజకవర్గం లోని



పంటలకు జీవం పోసినట్లు ఉంటుందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బయ్యన్న వాగు స్టేజ్‌ఉ2 పనుల ద్వారా ఎస్సారెస్పీ కాలువ నుంచి పంట పొలాలకు నీటిని బుధవారం ఎమ్మెల్యే మందుల సామెల్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, చివరి ఎకరం వరకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి విడుదలతో నియోజకవర్గ రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. సాగునీరు రావడంతో పంటలపై ఆశలు పెరిగాయని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ అర్చకులు ఉత్తరా పల్లి నరసింహా చార్యులకు ఉత్తమ అవార్డుల అందజేత

నార్కట్ పల్లి, జనవరి 7 ( ప్రజా జ్యోతి ):

బ్రహ్మశ్రీ అర్చకులు ఉత్తరా పల్లి



నరసింహచార్యులు, వారి ధర్మ పత్ని కరుణ శ్రీ, వారి కుమారుడు మణికంఠచార్యులు, కుమార్తె, సాయి దుర్గ, ఈయన తల్లిదండ్రులు శ్రీ ఆంజనేయ స్వామి అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరా పల్లి లింగాచారి వజ్రమ్మ దంపతులకు ద్వితీయ పుత్రుడు. ఆయన విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన వాడు. వారి తండ్రి వడ్రంగి వృత్తి చేసుకుంటూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో అర్చకునిగా దేవుడు మీద ఉన్న భక్తిశ్రద్ధలతో భజన చేసేవారు నరసింహాచార్యులు, కుమారుడు అవ్వడంతో తండ్రి మాంద్ర గ్రామంలోని ఐదవ తరగతి వరకు, వనిపాకల గ్రామంలో ఏడవ తరగతి వరకు, ఉరుమడ్ల గ్రామంలోని 9వ తరగతి, చిట్యాల లో పదవ తరగతి వరకు చదివారు. నల్లగొండ జూనియర్ కళాశాలలో ఇంటర్ వరకు చదివి, ఓపెన్ డిగ్రీ వరకు చదువు పూర్తి చేసి తన తండ్రి గారి వద్ద వడ్రంగి పని చేస్తూ అర్చకత్వం చేస్తూ, 2008వ సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హయంలో ధూప దీప నైవేద్యం రావడం వల్ల వారి నాన్నగారు నరసింహాచార్యులు పేరు మీద దేవాలయం రిజిస్ట్రేషన్ చేశారు. ఆయనకు 2500 జీతం



అప్పటినుండి రాగా మనో ధైర్యంతో.. ముందుకు రావాలని సంకల్పంతో నెమ్మాని గ్రామానికి చెందిన పౌరోహితులు గుండె పూడి జానకి రామ శర్మ దగ్గర 19 సంవత్సరాలుగా శిష్యరికం చేసి అర్చకత్వం, పౌరోహిత్యం, చేస్తూ సనాతన ధర్మం గురించి హిందూ ధర్మం ప్రభావం చేస్తూ దీపారాధన లేని గ్రామంలో దీపారాధన చేస్తూ తన సొంతంగా జ్ఞాన జ్యోతి కార్యక్రమాలను పక్కన పెట్టి హరికథ, బుర్రకథ, కూచిపూడి, నాట్య భారత నాట్యం, వంటి భజన కార్యక్రమాలలో పాల్గొంటూ, 2014లో 45 సంవత్సరాల క్రితం వెలసిన నార్లగుట్ట నరసింహ, ఉత్తటూరు, పిల్లి గూడెం గ్రామాల్లో కొన్ని అనివార్య కారణాలవల్ల పూజలు ఆగిపోవడంతో, 2014లో



స్వామివారు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం లో అర్చకులుగా పనిచేస్తున్న నరసింహచార్యులకు భగవంతుడు సాక్షత్తు శ్రీ లక్ష్మనరసింహస్వామి కలలోనికి వచ్చి పూజ చేయాలనుకుంటున్నాడని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. మాంద్ర గ్రామంలోని ఉన్న లక్ష్మ నరసింహ స్వామి మాల ధారణ భక్తులకు, మరియు ఆంజనేయ స్వామి, అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి నార్లగుట్ట శుభ్రం చేస్తూ ఉండగా మల్లె పోయిన శ్రీశైలం అనే కన్య స్వామికి దర్శనం ఇచ్చారు. అప్పటినుండి నార్లగుట్టపై యజ్ఞం కళ్యాణం చేస్తున్నానని, ఇది భగవంతుని మహిమ అనుకోని, స్వామివారికి మొక్కలు తీసుకుని ఆయన తెలిపారు.

నరసింహాచార్యులకు బహుమతుల ప్రధానం, హైందవ కేసరి, అర్చక రత్న, అర్చక సామ్రాట్, అర్చక సింహ, అర్చక శిరోమణి, తెలంగాణ సాహితీ సంస్కృతి బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు సాంస్కృతి జాతీయ పురస్కారం, అర్చక సామ్రాట్, అర్చక రంగంలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు, పద్మభూషణ్ గుర్రం జాషువా సేవా రత్న అవార్డు, అలా చెప్పుకుంటూ పోతే కర్ణాటక, తెలంగాణ,ఆంధ్ర, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలో జ్యోతిష్య రత్న, ఢిల్లీలోని ఐకానిక్ అవార్డు, బెంగళూరులోని గ్లోబల్ ప్లాంట్ అవార్డు రావడం అన్ని గ్రామాల్లోని ప్రజలు, కవులు చెందినటువంటి వ్యక్తులు హర్ష వ్యక్తం చేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అవార్డుల గ్రహీత ఉత్తరా పల్లి నరసింహచార్యులను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా సన్మానించి అభినందించారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి: జడ్జి ఎండి గౌస్ పాషా

### అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి

**తుంగతుర్తి, జనవరి 7,(ప్రజా జ్యోతి):** డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉ



ద్యమించాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు కోర్టు నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ...యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్‌తో పాటు గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నమస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని పేరొన్నారు. తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ... డ్రగ్స్



రహిత సమాజ నిర్మాణానికి అందరూ పనిచేయాలని, డ్రగ్స్ నియంత్రణలో పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని, సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐ రజిత, ఎస్సై క్రాంతి కుమార్, ఎక్సైజ్ ఎస్సైలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్, న్యాయవాదులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ ఫలితాల్లో జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**మాకు మేమే సాటి మాకు రారు ఎవ్వరు పోటీ**

**జాగృతి విద్య సంస్థల చైర్మన్ డా,సూర్యనారాయణ రెడ్డి**

భువనగిరి,జనవరి 7(ప్రజాజ్యోతి)

2025 26 విద్యా సంవత్స రానికి గాను మహాత్మా గాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన డిగ్రీ 1,3,5,వ సెమిస్టర్ ఫలితాల్లో జాగృతి విద్యార్థులు టాపర్లుగా నిలిచారు.ఇట్టి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సింగన బోయిన మల్లేశం,మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎప్పటిలాగే యూనివర్సిటీ స్థాయిలో తమ ఫలితాలను తామే తిరగరాస్తున్నట్టు



తెలియజే స్తూ మెడల్స్ మరియు జ్ఞాపికలను అందజేసి అభినందించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన మా విద్యార్థులుపిట్టల వాణి (బిఎస్సి) డేటా సైన్స్ 3 వ సెమిస్టర్ 9.84/10పరుచూరి మాధురి (బిఎస్సి) డేటా సైన్స్ 1వ సెమిస్టర్ 9.84/10పిన్నం,వాణి బిఎస్సి డేటా సైన్స్,1వ సెమిస్టర్ 9.8/10చింతల స్రవంతి (బీకాం) 1వ సెమిస్టర్ 9.8/10గుల్జార్ తబస్సుశీ (బిఎస్సి)ఏ జెడ్ సి 1వ సెమిస్టర్ 9.68చింతల సిరి ( బీకాం) 5వ సెమిస్టర్ 9.6గొలనుకొండ చందన (బీఎస్సీ).బి జెడ్ సి ఎస్,5 వ సెమిస్టర్ 9.44 సిలివేరు వర్షిత (బీకాం),5 వ సెమిస్టర్ 9.4గూడూరు నిఖిల్ ( బిఎస్సి ) డేటా సైన్స్,3వ సెమిస్టర్ 9.4 చేట్టం ఝాన్సీ (బీఎస్సీ) బి జెడ్ సి 5 వ సెమిస్టర్ 9.32మట్ట మనిషా (బీఎస్సీ) బి జెడ్ సి,5వ సెమిస్టర్ 9.28ఉడుత శ్వేత (బీఎస్సీ) డేటా సైన్స్,5 వ సెమిస్టర్ 9.24ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి అకడమిక్ కోఆర్డినేటర్ నవీన్,ఎల్మారెడ్డి వెంకటర మణ బాలేశ్వర్ బస్వరాజ్ ఉపేందర్ రెడ్డి శ్రావణి శైలేష్ వీరేందర్,సోనీ,రాజు తదితర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలి

**కృష్ణ,గోదావరి జలాలలో తెలంగాణ నీటి హక్కులు సాధిస్తాం**

**డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఆర్ ఌ బి గెస్ట్ హౌజ్, ఇరిగేషన్ కార్యాలయాల పనుల పరిశీలన**

**1.71 కోట్ల రూపాయల కల్యాణ లక్ష్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి**

**2160 సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లకు దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్, జనవరి 07 (ప్రజా జ్యోతి):

అర్ధ శతాబ్దానికి పైగా సేవలు అందించేలా ప్రభుత్వ



కార్యాలయాలు నాణ్యతతో నిర్మించాలని ఎలివేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కృష్ణ, గోదావరి జలాలలో తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులు సుప్రీం కోర్ట్, కేంద్ర జల సంఘం, కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపించి సాధిస్తామన్నారు. అనంతరం హుజూర్ నగర్ పట్టణంలో రూ. 4.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రూ. 7.5 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణాలను, రూ. 8 కోట్లతో నిర్మిస్తున్న ఆర్&బి గెస్ట్ హౌస్ కమ్ షాపింగ్ కాంప్లెక్స్, రూ. 7 కోట్లతో చేపట్టిన నీటిపారుదల శాఖ కార్యాలయ పనులను పరిశీలించారు.

**షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కులు అందజేత**

పట్టణంలోని హుజూర్ నగర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద హుజూర్ నగర్ నియోజకవర్గం లోని హుజూర్ నగర్, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి



మండలాల్లో 1.71 కోట్ల రూపాయలు విలువ చేసే షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు కొరకు ఈ నెల 8 (గురువారం) నుండి పది రోజులు పాటు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి అర్హులను గుర్తించి ఫిబ్రవరి నెలలో వారికి ప్లాట్స్ కేటాయించడం జరుగుతుందన్నారు.

ఈ 15 ఏళ్ల శ్రమకు ఫలితం త్వరలో దక్కబోతుం దని తెలిపారు.

అద్దె ఇంట్లో ఉంటున్న, స్థలం ఉన్నా లేకపోయినా, ఇల్లు లేని అర్హులందరికీ సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు ఎవరికీ ఒక్క పైసా ఇవ్వకుండా ఉచితంగా కేటాయిస్తామని తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలో 28 కోట్ల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మించానని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని జూన్ నాటికి పూర్తయి అందుబాటులోకి వస్తాయని, ప్రభుత్వ హాస్పిటల్ లో నూతన ఓపి బిల్డింగ్, సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంకులను నిర్మించానని, జాబ్ మేళా ద్వారా హైదరాబాద్ నుండి 270 కంపెనీలు హుజూర్ నగర్ పట్టణానికి తీసుకువచ్చి యువతకు 4500 ఉద్యోగాలు వచ్చేలా చేశానని, 40 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, 6 కోట్లతో ఐ టి ఐ కళాశాల నిర్మాణం ఇలా హుజూర్ నగర్ నియోజకవర్గంలో విద్యా, వైద్యం, రోడ్లు, విద్యుత్, ఇండ్లు కనివిని రీతిలో నిర్మించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నానని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఇరిగేషన్ ఈ ఈ నాగభూషణం, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డిఈ రమేష్, తహసిల్దారులు, ఎంపీడీవోలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## గొలనుకొండలో గ్రామసభ

**ఆలేరు జనవరి 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో గ్రామసభ బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి మానస, ఏఎన్ఎం కవితా రెడ్డి,ఉప సర్పంచ్ బాకీ యాదగిరి , వార్డు సభ్యులు బిక్షపతి, సత్యనారాయణ, హైమావతి ,ఆండాలు, పద్మ అంజిరెడ్డి, రజిత ,వెంకటేష్ ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## ఫేస్ టూలో 75 గజాల భూమి, ఐదు లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మింప చేస్తాం: ఎమ్మెల్యే



**ధర్పల్లి :జనవరి/ 7 (ప్రజా జ్యోతి)** నిజమాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఈరోజు ఎంపీడీవో కార్యాలయం ఆవరణ లో ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలాలకు చెందిన 201కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ బీజేపీ వాళ్లు ఏం మిగిలించారు రైల్వేలు అమ్మింంద్రు,ఎయిర్పోర్ట్ అమ్మింంద్రు, మైన్స్ అమ్మేంద్రు ఇండియా ఫర్ సేల్ అన్నట్టుగా చేస్తున్నారు కాబట్టి గమనించాలి. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాటమీద నిలబడుతుంది ఎన్నికల్లో చెప్పిన విధంగా రెండు సంవత్సరాల్లో అన్ని హామీలు నెరవేరుస్తున్నాం అంతేకాకుండా చదువుకునే పిల్లలకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చిన, యువత గంజాయి మత్తులకు వైపు నడుస్తున్నారు వారిని ఆపాలంటే స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుచేసినము టిఆర్ఎస్ గురించి మాట్లాడితే అసెంబ్లీలో కృష్ణ జలాల గురించి గోదావరి జలాల గురించి మాట్లాడదాం అంటే అసెంబ్లీలో ఉన్నారా పారిపోయారు మళ్లీ వచ్చేది కాంగ్రెస్ పార్టీ అందరూ గమనించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ దర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్చిన బాలరాజు వివిధ మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎమ్మార్వో శాంత, ఎంపీడీవో లక్ష్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గంగారం తండా జిపి పరిధిలో జనరల్ బాడీ సమావేశం



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 7** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో జనరల్ బాడీ సమావేశం గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిర్వహించారు ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా సక్రమంగా అందడం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు తక్షణమే సమస్యను పరిష్కరించి గ్రామానికి నిత్య నీటి సరఫరా అందించాలంటూ జనరల్ బాడీ తీర్మానం చేసింది. అలాగే ఎస్సీ కాలంలో అవసరమైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కోసం సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపించాలని నిర్ణయించారు కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామపంచాయతీ కి రావలసిన హౌస్ టాక్స్ తో పాటు ఇతర పన్నుల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని గుర్తించి వాటిని వసూలు చేయాలని తీర్మానించారు ద్వారా గ్రామ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్తాయని సభ్యులు తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి అవసరమైన స్థలం కేటాయింపు పై కూడా చర్చించి తగిన నిర్ణయాన్ని ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరుకుల సంగీత దిలీప్ ఉపసర్పంచ్ బాదావూమ నాయక్ వాడు మెంబర్లు గూగుల్ సుధారాణి రాథోడ్ మమత గుగులోత్ గణేష్ గంగావత్ బాబూలాల్ జరుపుల బుజ్జి. గ్రామపంచాయతీ సెక్రటరీ సింగోటం కారబర్ శీను గ్రామ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు

## చైనా మాంజలపై అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించిన ఎస్సై సందీప్



**ఇందల్వాయి, జనవరి 07,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ప్రాణాంతకమైన చైనా మాంజా వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని మండల కేంద్రంలోని ఇందల్వాయి ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో దుకాణాలు,గోదాములు, అనుమానాస్పద ప్రాంతాలలో విస్తృత ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైనా మాంజా వల్ల పక్షులు, జంతువులు మాత్రమే కాకుండా ద్విచక్ర వాహనదారులు చిన్నారులు కూడా తీవ్ర ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ చైనా మాంజా అమ్మకం లేదా వినియోగం జటరిత నేరమని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా చైనా మంజను పూర్తిగా నివారించి సాంప్రదాయ దారంతో తయారైన గాలిపటాలని ఉపయోగించాలని పోలీసులు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. పోలీసుల ఈ చర్యలతో మండలంలో భద్రత పెరుగుతుందని ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ఇది ఒక ప్రశంసనీయమైన ముందడుగు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## నూతన పరిశోధనలకు కామారెడ్డి సైన్స్ ఫెయిర్ వేదిక కావాలి



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 07. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి లోని అబ్దుల్ కలాం ప్రాంగణం విద్యానికేతన్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్నటువంటి ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ మరియు 53వ రాజ్యస్తరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వశీన్ సందర్శించి సమీక్షంచడమే కాక పలు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 887 ప్రదర్శనలు సైన్స్ ఫెయిర్ కు రానున్న సందర్భంగా ఏడు సత్యంస్లో వారేగా వర్గీకరించి వాటికి రూములను కేటాయించి తగు ఏర్పాట్లను చేయడం జరిగింది ప్రతి ఒక్క విభాగానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ మొత్తం 27 విభాగాలలో కమిటీలను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు విజ్ఞాన శాస్త్ర అభిమానులకు భావితరాల సైంటిస్టులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయడం జరిగింది ఏర్పాట్లను సమీక్షంచిన జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ముఖ్యంగా మంచినీటి వసతిని మరియు భోజన వసతిని సౌకర్యవంతంగా ఉంచాలని భావిశాస్త్రవేత్తలకు అనుగుల మైనటువంటి వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారిలో కొత్త ఆలోచనలను రేకే తెచ్చి రాబోవు తరాలకు సౌకర్యమంతమైనటువంటి పరిశోధనలు చేసే దిశగా వారి ఆలోచన దృక్పథన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించడం జరిగింది ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమమే అయినప్పటికీ ప్రస్తుతం ఆధునికత ల్రైట్ వేగంతో దూసుకుపోతున్న తరుణంలో నూతన ఆవిష్కరణల ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా కామారెడ్డి సైన్స్ ఫెయిర్ కేంద్ర బిందువు కావాలని సూచించడం జరిగింది.

## సిపిఐ పార్టీ శతజయంతి జెండా ఆవిష్కరణ




**రామారెడ్డి జనవరి 07 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాల శతజయించి ఉత్సవాల సందర్భంగా రామారెడ్డి మండలం కేంద్రంలో జండావిష్కరణ సిపిఐ రామారెడ్డి కార్యదర్శి హైదర్ సమక్షంలో ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్ మాట్లాడుతూ వంద సంవత్సరాల సందర్భంగా చలో ఖమ్మం18 న 5.లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిత్యవసర ధరలు బ్యాంకింగ్ ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగాలను రైతు చట్టాలను ఆదాని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు, జిల్లా నాయకులు దేవయ్య, ఈశ్వర్, హైదర్, లక్ష్మ, శుక్రు,రాజా మమ్మద్,షేక్ మదర్, హర్షత్, నర్సింలు,బడే మియా,నరసింహులు, శంకర్,రాజమణి, ఈ కార్యక్రమంలో 60 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు మండలాలకు షాదీ ముబారక్ఉకళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి







**నిజామాబాద్ రూరల్, జనవరి 8 (ప్రజా జ్యోతి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండల కేంద్రంలో బుధవారం మూడు మండలాలకు చెందిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలకు సంబంధించిన చెక్కులను రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరికొండ మండలానికి 64, ధర్పల్లి మండలానికి 92, ఇందల్వాయి మండలానికి 45 చెక్కులు కలిపి మొత్తం 201 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, వివిధ సంక్షమ పథకాల ద్వారా మహిళలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నదని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయనౌ కల్వకుంట్ల కుటుంబం మొత్తం రాష్ట్రాన్ని దోచుకున్నది అని ఆరోపించారు. అప్పుడు ఏడవని కవిత ఇప్పుడు ఎందుకు ఏడుస్తోంది? అని ప్రశ్నించారు. అలాగే ముఖ్యమంత్రి గురించి ఏదైనా అంటే చూస్తూ ఊరుకోం అంటూ కేటీఆర్కు హెచ్చరికలు జారీ చేశారు.బీజేపీ ప్రభుత్వ విధానాలపై కూడా ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఎయిర్పోర్టులు అమ్మేశారు, రైల్వేలను ప్రైవేటీకరించారు, ఇండియా ఫర్ సెల్ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటంటే మాట నిలబెట్టుకుంటూ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని భూపతిరెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, ఉమ్మాజి నరేష్, ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ధర్పల్లి మండల అధ్యక్షుడు చిన్న బాలరాజ్, ఉపసర్పంచ్ గ్యామ శోభన్, మాజీ సర్పంచ్ రవిశంకర్, సీనియర్ నాయకుడు దేగం సాయన్న, భాస్కర్ రెడ్డి, సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, యూత్ వైస్ ప్రెసిడెంట్ రామ్, హుస్సేన్ నగర్ చిన్న వాల్గోట్, పెద్ద వాల్గోట్, గడ్కోల్, కొండూర్ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, మూడు మండలాల పార్టీ నాయకులు, మహిళా లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేఐటిఎస్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

- మహిళా రక్షణ ఉ పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి
- 350 మంది విద్యార్థులతో సైబర్ నేరాల నివారణ ప్రతిజ్ఞ




**నిజామాబాద్ రూరల్ జనవరి 7 (ప్రజా జ్యోతి)** ఆరు వారాల పాటు నిర్వహిస్తున్న "ఫ్రాడ్ క ఫుల్ స్టాప సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో భాగంగా, ఆరవ వారం అంశంగా మహిళా రక్షణ పిల్లల సంరక్షణ పై కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కే ఐ టి ఎస్, నిజామాబాద్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా శ్రీమతి సాయి శ్రీ, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ౧+జూదీ, టి జి సి ఎస్ బి హైదరాబాద్ హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొని సైబర్ నేరాలకు వ్యతిరేకంగా అవగాహనతో ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాజా సైబర్ నేరాల ధోరణులు, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ప్రాధాన్యత, అలాగే గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేయడం వల్ల నష్టాన్ని ఎలా తగ్గించవచ్చో వివరించారు. మహిళలు, పిల్లలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ మోసాలు, సిఎస్ఈఏఎం (చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లోయిటేషన్ అండ్ అబ్యూస్ మెటీరియల్)లిలికు సంబంధించిన నేరాలు ఎలా జరుగుతున్నాయో, వాటి నుంచి ఎలా రక్షంచుకోవాలో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో బస్వరెడ్డి, ఏడీసీపీ, నిజామాబాద్; వై. వెంకటేశ్వర రావు, డీఎస్పీ, సి సి పి ఎస్ నిజామాబాద్; రాజా వెంకటరెడ్డి, ఏసీపీ, నిజామాబాద్ టౌన్, అలాగే సి సి పి ఎస్ ఎస్ఐలు, సిబ్బంది, మక్లూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్పై రూపొందించిన నాటికను ప్రదర్శించి, ఇటువంటి మోసాలు ఎలా జరుగుతాయో, వాటిని ఎలా నివారించాలో ప్రేక్షకులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ నాటికకు హాజరైన అధికారులు, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద ఘటనలను వెంటనే 1930కు లేదా ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీజ.అఅ ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## కస్తూరిబా గాంధీ హాస్టల్ తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి





**కమ్మర్‌పల్లి జనవరి 7,ప్రజా జ్యోతి.** కస్తూరిబా గాంధీ హాస్టల్ ను బుధవారం రోజున మండల ప్రత్యేక అధికారి రాజ గంగారాం తనిఖీ చేశారు. మొదట మండల పరిసత్తు కార్యలయం లో ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ శాలువ తో సన్మానచ్చారు. అనంతరం మండల, పంచాయతి కార్యదర్శి ల తో, వివిధ శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించరు. ఈ సమావేశం లో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవో సదా శివ్, సిబ్బంది ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్



**రామారెడ్డి జనవరి 07 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు రామారెడ్డి, ఇసనపల్లి, పోసానిపేట్, మోశంపూర్, ఉప్పల్ వాయి, గ్రామాలకు చెందిన సుమారుగా 315,000/- రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 9 మంది లబ్ధిదారులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, కోఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్, నామాల రవి, మండల యూత్ అధ్యక్షుడు పిప్పరి గణేష్, పశుపతి, మహేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, గాండ్ల నర్సింలు, రామ్ సింగ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపతిరెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి డొంకల్ సర్పంచ్ రోహిత్ గౌడ్

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 7** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీస్కుళ్లిన సర్పంచులు. దొంకల్ సర్పంచ్ రోహిత్ గౌడ్ మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి నూతనంగా ఎన్నికైన పలువురు సర్పంచులు కలిసి తమ తమ గ్రామంలో మేలుకున్న వివిధ సమస్యలు ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు గ్రామంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారాన్ని గుర్తిస్తూ సర్పంచ్లు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు గ్రామాల్లో సమంగా అభివృద్ధికి ప్రజా ప్రతినిధి అంతా ఐక్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు



## చైనా మంజ ధరలు అమ్మితే కఠిన చర్యలు

ఎస్ఐ అనిల్ రెడ్డీ



**కమ్మర్ పల్లి జనవరి 7,ప్రజా జ్యోతి.** ప్రమాదాలకు గురి చేస్తున్న చైనా మాంజ ధారాలను నిషేధించడం జరిగిందని, చైనా మంజ దారాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ అనిల్ రెడ్డీ తెలిపారు. అందులో భాగంగా కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల పలు దుకాణాలను సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించడం జరిగిందని అన్నారు. గాలిపటాలను ఎగురవేయడానికి సాధారణ దారాలను ఉపయోగించే బదులు చైనా మాంజదారాలను ఉపయోగించడం వలన వాహనదారులకు జంతువులకు పశువులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ఇలాంటి సంఘటనలు పునరావృతము కాకుండా వ్యాపారులు ఎక్కడ కూడా చైనా మాంజా దారాన్ని విక్రయించరాదని అన్నారు. ఆదేశాలను పాటించకుండా మంజాధారాలను అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమ్మర్పల్లి ఎస్సై జి అనిల్ రెడ్డి హెచ్చరించారు.

## గంగారం తాండ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు దుస్తులు పంపిణీ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 7** ఇందల్వాయి మండలంలోని ఉంగరం తాండ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సంగీత దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లల యోగక్షమాల సర్పంచ్ అది తెలుసుకున్నారు. పిల్లలకు సరైన సమయంలో పాలు గుడ్లు అలాంటి పనులు వంటి పౌష్టిక ఆహారాలు అందించాలని సర్పంచ్ సంగీత దిలీప్ సూచించారు చిన్నారులు ఆరోగ్యమే గ్రామపంచాయతీకి అభివృద్ధికి పునాదిగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు బాల్య దిశలో సరైన పోషణ అందించే భవిష్యత్తులో ఆరోగ్యం అంతమైన సమాజం ఏర్పడుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద ఆయమ్మ లక్ష్మ ఉపసర్పంచ్ ధూమ వాడు మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

### మునిసిపల్ పరిశుద్ధ కార్మికుల
# తొమ్మిది నెలల పిఎఫ్, ఇఎస్ఐ గోల్మాల్
– ఏఐటీయూసీ డివిజన్ కారుదర్శి నర్సిములు ఆరోపణ



**జహీరాబాద్, జనవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని మునిసిపల్ కాంట్రాక్ట పరిశుద్ధ మరియూ వాటర్ సప్లయ్ కార్మికుల తొమ్మిది నెలల పి ఎఫ్, ఇ ఎస్ ఐ డబ్బులు చెల్లించాలని బుధవారం రోజు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కే. నర్సిములు మాట్లాడుతూ మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల యొక్క పిఎఫ్ మరియు ఈఎస్ఐ 9 నెలల డబ్బులు అధికారులు స్వహ చేశారని ఆయన అన్నారు కార్మికుల నుండి ప్రతినెల వేతనంలో నుండి పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు కటింగ్ చేసి తొమ్మిది నెలలు అవుతున్న ఇంత వరకు ఆ యొక్క పీఎఫ్ ఈఎస్ఐ సంస్థల్లో జమ చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కార్మికులకు చిన్నచిన్న ప్రమాదాలు జరిగినప్పుడు ఈఎస్ఐ హాస్పిటల్ కు వెళ్ళిన సందర్భంలో మీ యొక్క డబ్బులు కట్టలేదు కాబట్టి మీ పేర్లు లేవు ఇక్కడ అని చెప్పి తిరిగి పంపడం జరుగుతుంది. దానితో కార్మికులు అయో మయంలో పడతు ఉన్నారు. దానివలన కార్మికులు బయట ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్తే వేయిల రూపాయలు ఖర్చు అవుతున్నాయని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ కట్టకపోవడం వలన గతంలో జరిగిన మాదిరిగానే జరుగుతుందని అనుకోవాల్సి వస్తుందని అన్నారు రెండు నెలలుగా పారిశుద్ధ మరియు వాటర్ సప్లైకాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు గత రెండు నెలలుగా ఇవ్వడం లేదని అన్నారు. వేతనాలు సరిగా ఇవ్వకపోగా కార్మికులు కుటుంబాలతో ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పీఎఫ్ డబ్బులు ఈఎస్ఐ డబ్బులు వెంటనే చెల్లించకపోతే పీఎఫ్ కమిషనర్ కార్యాలయని మరియు మున్సిపల్ కార్యాలయాన్ని మొట్టడిస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు వాటిపై విచారణ జరిపిస్తామని ఆయన ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు.

# ప్రజల క్షమమే ద్యేయం
– సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ)
– చారి హాస్పిటల్ సౌజన్యంతో క్యాంపు విజయవంతం



**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 07:** నా పై నమ్మకం తో సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరి క్షమమే ద్యేయంగా కృషి చేస్తానని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) స్పష్టం చేశారు. బుధవారం అప్పాజిపల్లి గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో చారి హాస్పిటల్ మెదక్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య క్యాంపుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చిన వారికీ డాక్టర్ లు రమణారెడ్డి, హరిప్రియ లు బీపీ షుగర్ థైరాయిడ్ పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణి చేశారు. అవసరమైన మెరుగైన చికిత్స కోసం మెదక్ కు తరలిస్తున్నట్టు సర్పంచ్ నాయిని వెంకగౌడ్ (గజినీ ) పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ నర్సింలు, వార్డ్ మెంబెర్స్ సదాల నర్సిములు, కదూరి సుశీల, రామాంజం, వీరేషం, గ్రామ ప్రజలు అక్కమ్మ కిషన్, చింతల షేకులు, సదాల వెంకటేశం,తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 26 మందికి చెక్కులు
– 8 లక్షల 84 వేల పంపిణి చేసిన రాజిరెడ్డి





**కొల్చారం (ప్రజా జ్యోతి) జనవరి 0 7 :** మండలానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చొరవ తో ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా 26 మందికి 8 లక్షల 84 వేల రూపాయల చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా నర్సాపూర్శ్రీ లో సాయి కృష్ణ గార్డెన్లో లబ్ధిదారులకు అందించారు. ఇంత పెద్ద మొత్తం చెక్కులు నిరుపేదలకు అందించిన ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ గౌడ్లబ్ధిదారులు మాట్లాడుతూ ఈ సీఎంఆర్ఫ్ ద్వారా మాకు అందించిన సహకారాన్ని ఎప్పుడు మర్చిపోమని సహకరించిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్న గణపురం సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పాండురంగారెడ్డి, మండల సీనియర్ నాయకులు కొంగోడు బందెల సామేల్, శివకుమార్ గౌడ్ ,లక్ష్మయ్య, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం ,గ్రామ శాఖ అధ్యక్షులు రాములు, వార్డ్ మెంబర్ అయిలి నవీన్ కుమార్, మల్లేశం, సీనియర్ నాయకులు శ్రీనివాస్, లక్ష్మయ్య ,అప్పాజీపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పహజ్ పాషా ,నాగభూషణం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రేగోడ్ మండల సర్పంచ్ ఫోరం
# అధ్యక్షులుగా పర్వీన్ సుల్తానా చోటు మియా



**ప్రజా జ్యోతి రేగోడ్ (7 జనవరి 2026):** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ అధ్యక్షతన రేగోడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులుగా పర్వీన్ సుల్తానా చోటు మియా, ఉప అధ్యక్షుడు కునదొడ్డి ఆనందం, జనరల్ సెక్రటరీ బేగరి పండరి, జాయింట్ సెక్రటరీ ఎల్పుగొండ రవి కుమార్, ట్రెసరర్ వడ్య సంగ్యనాయక్లను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పనిత శివరాజ్ ,నాగమొల్ల సంగమేశ్వర్,నిర్మలా దర్శన్,నర్సమ్మ మోహన్ రెడ్డి ఫోరం మెంబెర్స్గా మున్నూరి సరోజన కిషన్,లావుద్య సక్కుబాయి పీర్య నాయక్,చాకలి నాగలక్ష్మ నర్సింలు,ర్యాకల వీరమ్మ సాంబశివుడు,వేముల అపర్ణ సంతోష్ ,మాల సంగమ్మ జైరాం..లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేంద్ర పాటిల్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫాజిల్, సంగమేశ్వర్, మాజీ పిఎస్–ఎస్ డైరెక్టర్ శివాజీ పాటిల్, ఉప సర్పంచ్లు వేల్పుల ప్రవీణ్, బోయిని రమేష్, గంగారెడ్డి, సాగర్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**కొమురవెల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి):–** కొమురవెల్లి ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్యక్షత వహించగా, స్థానిక ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తోట మహేష్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు సూచనలు అందించారు. హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు అక్షరజ్ఞానం నేర్పాలి
– సామాజిక వర్గాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలి – ఎంపీ సోదరుడు నగేష్ షేట్కార్



**నారాయణఖేడ్ జనవరి 7 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సగృహంలో ఎంపీ సోదరుడు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ అధ్యక్షులు నగేష్ షెట్కార్ చేతులు మీదుగ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను రాష్ట్ర కార్యదర్శి ఎన్. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నగేష్ షెట్కార్ మాట్లాడుతూ.... నిరుపేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు అక్షరజ్ఞానం నేర్పాలని, సామాజిక వర్గాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ఎస్సీ ఎస్టీ ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలకు అండగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలు గర్వపడే విధంగా మీ సంఘం సేవ కార్యక్రమాలు ఉండాలన్నారు. పత్రికల్లో ప్రచారం కోసం, వ్యక్తిగత అభివృద్ధి కోసం సంఘాలు పెట్టకూడదన్నారు. కలలుగన్న ప్రపంచ మేధావి అంబేద్కర్ జాతీ రత్నం ఆశయాలు నెరవేర్చటకు ప్రణాళికతో పేదరికం నిర్మూలన కోసం సంకల్పంతో కృషి చేసినప్పుడే సంఘం పోరాట ఫలితాలు పేదలకు అందుతాయని దానికి పోరాటమే సరి అయిన మార్గం అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ సమాజ సేవకు సిద్ధం కావాలన్నారు. ఉపాధ్యాయులు జ్ఞానవంతులని ఆ జ్ఞానాన్ని విద్యార్థులకు అందించినప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. ఈ సంఘం అంబేద్కర్ ఆశయసాధన కోసం ఏర్పడిన సంఘం అన్నారు. ఉద్యోగుల సమస్యల కోసం దశల వారిగా పోరాటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు రవినాయక్, గణపతి, రాజ్ కుమార్, చందర్, రాకేష్, సర్దార్, హీరాలాల్ జాదవ్, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి
– గ్రూపు రాజకీయ లేనప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుంది
– గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు కలిసినప్పుడే గ్రామం అభివృద్ధికి తోడ్పడుతుంది
– గ్రామాల ప్రజలు ఓట్లేసి ఎంచుకుంది గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ వార్డు సభ్యులు కలిసి పని చేయాలి



**మనోహరాబాద్, జనవరి 07 ( ప్రజా జ్యోతి)** మనోహరాబాద్ మండల వ్యాప్తంగా గ్రామాలలో సర్పంచులు వార్డు సభ్యులు కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. గ్రూప్ రాజకీయాలతో గ్రామ అభివృద్ధిని కొంటుపరిస్తే సర్పంచులకు వార్డు సభ్యులకు పేరేమంటుందని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల గ్రూపు ఫుల్ గా ఏర్పడి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామం బాగుండాలంటే పాలకవర్గం బాగుంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి గ్రూపు రాజకీయాలు చేయకుండా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు కలిసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పలువురు కోరుతున్నారు. గ్రూప్ రాజకీయాల పేరుతో గ్రామాల అభివృద్ధికి గుంటుపడే విధంగా పని చేయవద్దని పలువురు వాపోతున్నారు. గెలిచి నెల అయినా ఆయా గ్రామాల్లో మొదలైన గ్రూప్ రాజకీయాలు ఇప్పటికైనా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు కలిసికట్టుగా ముందుకు సాగితే గ్రామ అభివృద్ధి చెందుతుందని పలువురు విశ్లేషిస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ తీరును మార్చుకోవాలి
– కాంగ్రెస్ పార్టీ సర్పంచుల మద్దతుతో ఈ నెల రెండున సర్పంచుల ఫోరం ఏర్పాటు
– బిఆర్ఎస్కు మద్దతును ఖండించిన జాజితాండ సర్పంచ్
– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలసత్వమే – బిఆర్ఎస్ ఫోరమ్ ఏర్పాటుకు దారి
– సర్పంచుల మద్దతు మాకే ఉంది –
కౌడిపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి7** ముందుగానే అధికార పార్టీ మండల సర్పంచ్ల ఫోరం అందరి సర్పంచుల ఆమోదం మేరకు బహిరంగంగా ప్రకటిస్తే బిఆర్ఎస్ పార్టీ దిగజారి మద్దతు లేకున్నా సర్పంచ్ భర్త హాజరుతో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షని ఎంపిక చేసినట్లు ప్రకటన చేయడం అది బిఆర్ఎస్ పార్టీకే చెల్లుతుందని జిల్లా సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఎద్దేవ చేశారు. బుధవారం నాడుకౌడిపల్లి మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ల ఆమోద తీర్మానం మేరకు తనను మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా గత వారం రోజుల క్రితం ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. తమ పార్టీలోని కొందరు తమ ఎదుగుదలను చూసి ఓర్వజాలక దొంగ దారిన కాంగ్రెస్ గెలుపొందిన సర్పంచ్ల భర్తలను బలవంతముగా తీసుల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు మద్దతు తెలిపిస్తూ, సర్పంచ్ల ఫోరం అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగినట్లు స్వయానా మహిళా సర్పంచులు ఆరోపించడం జరిగిందన్నారు. పార్టీకి నమ్మకద్రోహం చేసే ఎంతటి నాయకులైనా అధిష్టానం వారినీ పార్టీ క్రమశిక్షణ చర్యల కింద తీసుకొని తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. జాజి తాండ సర్పంచ్ శోభ హరి సింగ్ బి.ఆర్.ఎస్ ఏర్పాటు చేసిన సర్పంచ్ల ఫోరం ఎంపిక కు వెళ్లకున్న తన మద్దతు తెలిపినట్టు ప్రకటన చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచింది కేవలం 12 మంది సర్పంచులైన, కాంగ్రెస్ సర్పంచులను భయభ్రాంతుల గురిచేసి అవాస్తవాలను ప్రచారం చేయడం బిఆర్ఎస్ పార్టీకే సిగ్గు చేటు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అనుభవిస్తూ, టిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా పనిచేసే నాయకులు తమ వక్రబుద్ధిని మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కౌడిపల్లి సర్పంచ్ల ఫోరం అధ్యక్ష ఆమోద తీర్మాన పత్రాన్ని అధిష్టానం దృష్టికి తీసుల్లి, తనపై కక్ష పూరిత సాధింపు చర్యలు భాగంగా టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన వారి పై ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. కౌడిపల్లి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిని తానేనని చందం కృష్ణ గౌడ్ తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ చేసే తప్పుడు అవాస్త ప్రచారాలని ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు తండా సర్పంచ్ మూడ్ ధన్సింగ్ నాయకులు, అల్మాయిపేట మల్లేశం, పోచయ్య , కౌడా శ్రీనివాస్ గుప్తా, రమేష్ గౌడ్ ,నాగరాజు, వెంకటేశ్వరరావు ,రాగుల భూమయ్య పటేల్, తదితరులు పాల్గొన్నారు.

### కళాశాలలో ప్రిన్సిపల్ పై
# అధ్యాపకుల ఫిర్యాదుపై జిల్లా అధికారి విచారణ





**అల్లాదుర్గం జనవరి 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకుల మధ్య చిన్నపాటి గొడవలపై బుధవారం డి ఐ ఈ ఓ మాధవి ఇరువురిని కూర్చోబెట్టి విచారణ జరిపారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సత్తయ్య, తమను అకారణంగా వేధిస్తున్నారని అధ్యాపకులు శంకర్ ఫిర్యాదు చేయడంతో ఇరువురికి మద్దతుగా గ్రామస్తులు కళాశాలకు చేరుకోవడంతో ఉద్రిక్తతకు దారితీసాయి. ఈ సందర్భంగా సీఐ రేణుక రెడ్డి, ఎస్ఐ శంకర్ లు కళాశాలకు చేరుకొని రాజకీయాలు వద్దని వారిని పంపించేశారు. దీనిపై డి ఐ ఓ మాధవి ఇరువురిని విచారణ చేసి ఇకనుండి కళాశాలలో ఏలాంటి సంఘటన జరిగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించడంతో ఇప్పటినుండి కలిసిమెలిసి ఉంటామని ప్రిన్సిపాల్ , సిబ్బంది తెలపడంతో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా మంచి విద్యాబోధన అందించాలా అందరు కృషి చేయాలని సూచించారు. కళాశాలలో ఇకనుండి అందరం కలిసి పని చేస్తారని డి ఐ ఈఓ తెలిపారు.

**ప్రిన్సిపాల్ పై ఆరోపణలు అవాస్తవం గ్రామస్తులు డిఐఓకు వినతిపత్రం.**

కళాశాల ప్రిన్సిపాల్ గా సక్రమంగా విధులు నిర్వహిస్తూ, నిబద్ధత పనిచేస్తున్న కొందరు కావాలని ఆయనపై బురద జల్లుతున్నారని పలువురు గ్రామస్తులు డిఐఓకు వినతిపత్రం అందజేశారు. కళాశాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ, విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం, ఎన్సిసి ప్రోగ్రాం, ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాడని, కొందరు అధ్యాపకులు కులం పేరుతో ప్రిన్సిపల్ పై ఫిర్యాదు చేస్తున్నారని ఇవన్నీ అవస్తవమని వారు డి ఐ ఈ ఓ మాధవికి వినతి పత్రం అందజేశారు.

# భారాసతో వెలుగులు.. కాంగ్రెస్ పాలనలో చీకట్లు..
– మత్స్యకారులంటే అంత నిర్లక్ష్యమెందుకు మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్



**చిన్నకోదూరు, జనవరి07,(ప్రజా జ్యోతి):–** బిఆర్ఎస్ పాలనలో మత్స్యకారుల జీవితాల్లో సంక్షమం, అభివృద్ధి కనిపిస్తే నేటి కాంగ్రెస్ పాలనలో చీకట్లు తప్ప మరొకటి కనిపించడం లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ మండిపడ్డారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకారుల జీవనాధారమైన చేప పిల్లల విడుదలపై ప్రభుత్వం ఎప్పుడు స్పందిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. వాగ్దానాలకే పరిమితమై మత్స్యకారుల జీవితాలతో చెలగాటమాడటం సరికాదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగనాయక సాగర్, అనంతగిరి రిజర్వాయర్లలో చేప పిల్లలను సరైన సమయానికి వదిలి మచ్చ కారుల ఆర్థిక అభివృద్ధికి హరీష్ రావు కృషి చేశారన్నారు. చేప పిల్లల పంపిణీ కాకుండా మత్స్య కారులందరికి ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్ వాహనాలను అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి నేటికీ చేప పిల్లల పంపిణీ చేయకపోవటంతో రంగనాయక, అనంతగిరి ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు వెలవెలబోతున్నాయన్నారు. ఉత్తముచ్చట్లు మానేసి చేప పిల్లల పంపిణీ ఎప్పుడు చేస్తారో జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షమ పథకాలలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేష్ చంద్ర,నాయకులు రాజిరెడ్డి తదితరులున్నారు.

# శ్రీభావిగి భద్రేశ్వర స్వామి ఆశీస్సులతో అభివృద్ధి పనులు చేశాం

• దుఖాణ సముదాయం చారిత్రాత్మకమైనది • దేవాలయ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే • అడ్డంకులను అధిగమించి అభివృద్ధి చేశాం
• దుఖాణ సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే • వ్యాపారస్తులకు అండగా ఉంటా • తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు జనవరి 7 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థానం అధీనంలోని దుకాణాల సముదాయములను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్), స్థానిక చైర్మన్ కిరణ్ పటేల్ తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు చరిత్రలోనే శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయగలిగామని చెప్పారు. జిల్లాలోనే ఎంతో పేరు ప్రతిష్టలు కల్గిన దేవాలయాన్ని గత పాలకులు సొంత లాభర్జన కోసం ఇబ్బందులకు గురిచేసారని చెప్పారు. మొదట్లో చెప్పిన విదంగానే దేవాలయం రూపురేఖలు మారుస్తాం అని చెప్పాము అలాగే చేశామని ఎమ్మెల్యే చెప్పారు. ఆలయంలో భక్తులకు దాసోహం నిర్మించాలని ఆ రోజు ఓ పెద్దమ్మ చెప్పిందన్నారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న ఒడిదుడుకులు ఎన్ని అడ్డొచ్చిన అందరి సహకారంతో ముందుళ్ళి దాసోహం నిర్మించాం అని చెప్పారు. గత నాయకుల లాగ శిలాఫలకాలు వేసే నాయకున్ని కాను అని చెప్పారు. అనుకున్న పనిని సకాలంలో పూర్తిచేసేంతవరకు నిద్రపోనని గుర్తు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ (17 దుఖణాలు) నిర్మాణం పూర్త చేయడంతో త్వరలోనే వ్యాపారాలు కూడ కొనసాగించ వచ్చున్నారు. మొత్తం 64 దుకాణాలు నిర్మాణంలో ఉన్నాయని ప్రస్తుతం 17 షాపులు ప్రారంభించుకోవడం సంతోషకర మని పేర్కొన్నారు. అదేవిదంగా శిశు మందిర్ పాఠశాల ప్రాంగణము వద్ద వేద పాఠశాలను ఏర్పాటు చేయాలని సమాజం సభ్యులు డిమాండ్ చేశారు అది కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చా రు.కొంత మంది స్వార్థపరులు కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అడ్డుకోవడం కోసం హైకోర్టుకు వెళ్ళారని గుర్తు చేశారు.స్వామి వారి ఆశీర్వాదం సంపూర్ణంగా మనందరి పైన ఉండడంతోనే ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమిస్తామన్నారు. దేవాలయ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ చేసిన అభివృద్ధి పనులు స్థిర స్థాయిగా నిలిచిపోతాయన్నారు.నాడు ఎన్నికల సమయంలో స్వయంగా ఇచ్చిన హామీ 7వ గ్యారంటీగా భావించి ఇచ్చిన మాట తాండూరులోని వ్యాపారస్తులకు ఎవ్వరికి ఇబ్బంది కానివ్వనని చెప్పిన విదంగా కట్టబడి ఉంటానన్నారు.ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ కిరణ్ పటేల్, కమిటీ సభ్యులకు, వీరశైవ సమాజంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధికారి శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, సమాజం సభ్యులు పెద్దలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి..

– అవి ప్రభుత్వ కార్యాలయాలా? లేక రాజకీయ పార్టీ కార్యాలయాలా? – టీజేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ డిమాండ్



**పరిగి, జనవరి 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వినియోగంపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని తెలంగాణ జేఏసీ (టీజేఏసీ) వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలా? లేక అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ కార్యాలయాలుగా మారుతున్నాయా? అనే అంశంపై ప్రజల్లో సందేహాలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడమే కాకుండా, వికారాబాద్, తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో కూడా ఇలాంటి సమావేశాలు జరుగనున్నట్లు వార్తాపత్రికల్లో ప్రచురితమయ్యాయని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామాలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల స్వరూపంపై అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయని తెలిపారు. ఒకవేళ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు రాజకీయ పార్టీ కార్యాలయాలుగా భావిస్తే, గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన పార్టీ లకు అలాగే ఇతర రాజకీయ పార్టీలకు కూడా అక్కడ సమావేశాలు నిర్వహించుకునే సమాన హక్కు కల్పించాలని ముకుంద నాగేశ్వర్ స్పష్టం చేశారు. అలాగే, అవి ప్రభుత్వ కార్యాలయాలైతే రాజకీయాలకు అతీతంగా, కేవలం ప్రజా సేవ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు మాత్రమే వినియోగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ప్రధాన ఉద్దేశ్యం ఇదే :** తెలంగాణలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ప్రధాన లక్ష్యం ప్రజా సేవ, సౌలభ్యం తోపాటు సమన్వయమేనని ఆయన వివరించారు. ప్రజలు తమ కుటుంబ, ఆరోగ్య, ఉపాధి, అభివృద్ధి సంబంధిత సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడానికి ఇవి ఉపయోగపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ, అధికారు లతో సమన్వయం, నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష వంటి అంశాలకు క్యాంపు కార్యాలయం కేంద్ర బిందువుగా ఉండాలని తెలిపారు. సాధారణంగా రెండు అంతస్తులుగా ఉండే ఈ భవనాల్లో ఎమ్మెల్యే కార్యాలయం, సమావేశ మందిరం, ప్రజల కోసం వేచి ఉండే గదులు వంటి సౌకర్యాలు ఉంటాయని వివరించారు.

**ప్రజా సేవకే పరిమితం కావాలి :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రజా సేవకు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన ప్రభుత్వ సాధనమని, రాజకీయ పార్టీ కార్యకలాపాలకు వేదికగా మారకూడదని ముకుంద నాగేశ్వర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని ఆయన కోరారు.

# ప్రజాల సమస్యలను తీర్చడమే ప్రధాన లక్ష్యం

మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజ్ యాదవ్




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 07 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ మందిపల్ గ్రామంలో గత రెండేళ్ల నుంచి సర్పంచుల పాలన లేక ప్రత్యేక పాలన అధికారులకు బాధ్యతలు అప్పగించిన గ్రామాలలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు,మురుగు కాలువలు తదితర కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోయారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా గెలిస్తే ఆ బాధ్యతలను మా పైవేసుకొని సక్రమంగా నిర్వహిస్తామని సర్పంచ్ నాగరాజు యాదవ్ ఇచ్చిన మాట మేరకు గ్రామాలలో వార్డుల పరంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తు త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం గత పదేళ్ల నుంచి బోరు మోటర్లు ఇరుక్కొని వృధాగా ఉన్న బోర్లను బుధవారం తీయించి వాటిని రిపేర్ చేసి త్రాగునీటి సమస్య తీర్చి,అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టి గ్రామ అభివృద్ధియే ప్రథమ లక్ష్యంగా పెట్టుకుంటామని సర్పంచ్ నాగరాజు యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పకుండా గ్రామాలలో బాధ్యతాయుతంగా పనులు నెరవేరుస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప,వార్డు మెంబర్ మల్లయ్య, చందు, కుమార్, నర్సింలు, వడ్డే కృష్ణయ్య, శివ, ప్రవీణ్, జానకిరామ్, శ్రీను, ఆజి, గ్రామ యువకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# గీత దాటితే వేటు తప్పదు!

• కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి
• కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలపై సమీక్ష
• రానున్న ఎన్నికలలో సమిష్టిగా పని చేయాలి
• తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
• జిల్లా అధ్యక్షుడు ధారా సింగ్
• పార్టీ పరిశీలకులు వినోద్ రెడ్డి




**తాండూరు జనవరి 7 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాల్సిన అవసరం ఉందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, పార్టీ పరిశీలకులు వినోద్ రెడ్డిలు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. బుధవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారసింగ్ , ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత, పార్టీ పరిశీలకులు వినోద్ రెడ్డి, రాంశెట్టి నరేందర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసిన ముఖ్య కార్యకర్తలు జిల్లా స్థాయి పదవుల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే పార్టీ కోసం ప్రతి ఒక్కరు కూడ అంకితభావంతో పని చేయాలన్నారు.పార్టీలో చురుగ్గా పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు.ఇదివరకు జరిగిన సర్పంచ్ ఎన్నికల తరహాలోనే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కష్టపడి పని చేయాలని ఆదేశించారు. అలాగే అర్హులైన వారికి ఉన్నత పదవులు సమయానుకూలంగా వచ్చే విధంగా పార్టీ అధిష్టానం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రె డ్డి,డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు మండల పార్టీ అధ్యక్షుడు నాగప్ప, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు, పార్టీ నాయకులు పట్లోళ్ళ (బొట్టు)నర్సిములు,వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు, కార్యకర్తలు ఉన్నారు.

# సీఈవో, డీఈవోలతో భేటీ అయిన ఎమ్మెల్యే శ్రీగణేష్




**బోయిన్ పల్లి, జనవరి 7.(ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం కంటోన్మెంట్ బోర్డు సీఈవో అర్వింద్ కుమార్ ద్వివేదితో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో స్టేట్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కంటోన్మెంట్ బోర్డు నుంచి మంజూరు కావాల్సిన ఎన్ ఓ సిలు ఆలస్యం కావడంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. త్వరితగతిన ఎన్ ఓ సిలు జారీ చేస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తవుతాయని ఎమ్మెల్యే కోరగా,దీనిపై స్పందించిన సీఈవో అర్విందే కుమార్ ద్వివేది త్వరగా ఎన్ ఓ సిలు ఇచ్చేలా అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అదేవిధంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న మరియు ప్రతిపాదిత పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈవోతో పాటు డీఈవో దినేష్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

## కాళిక మాత బోనాలను జంట గ్రామాల ప్రజలు విజయవంతం చేయాలి

– మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 07 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మక్త వెంకటాపూర్,మందిపల్ జంట గ్రామాల మధ్యన ఉన్న కాళికామాత బోనాలను శుక్రవారం రోజు నిర్వహించడానికి రెండు జంట గ్రామాలైన ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది. ఆలయశుద్ధి కార్యక్రమాన్ని బుధవారం రోజు జంట గ్రామాల ప్రజలు గుడి దగ్గర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం రోజు జరిగే కాళిక మాత బోనాల ఉత్సవాలను జంట గ్రామాల ప్రజలు ఘనంగా విజయవంతం చేయాలని అన్నారు.

## వికారాబాద్ జిల్లా ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా గోపాల్ నాయక్



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) జనవరి 07 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ సభావాత్ గోపాల్ నాయక్ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాములు నాయక్ చేతుల మీదగా వికారాబాద్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం సంఘం అధ్యక్షులుగా గోపాల్ నాయక్ నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యలను జిల్లా స్థాయిలో బలంగా వినిపిస్తూ ఉపసర్పంచ్ ల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ గ్రామాల అభివృద్ధికి జిల్లాలో కీలకపాత్ర పోషిస్తానని అంటూ నాపై నమ్మకం ఉంచి జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షునిగా నియమించిన రాములు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## మోమిన్ పేట్ దుర్గ భవాని హొటల్‌ను ప్రారంభించిన సీఐ వెంకట్ ఎస్సై అరవింద్

– యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ వెంకట్ ఎస్సై అరవింద్



**మోమిన్ పెట్ జనవరి 7 (ప్రజాజ్యోతి) :** స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి సీఐ వెంకట్ అన్నారు. బుధవారం నాడు మోమిన్పేట్ మండల కేంద్రంలోని నూతనంగా దుర్గాభవాని హొటల్లు ప్రారంభించారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలన అన్నారు. మాట్లాడుతూ.. యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారూ. ముఖ్యంగా యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా మంచి ఆదాయ మార్గాలు ఎంచుకొని అందులో స్థిరపడాలని యువతకు పిలుపునిచ్చారు. తప్పనిసరిగా హొటల్ ముందు సీసీ మెరాలు ఏర్పాటు చేయాలని యజమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బండ విష్ణువర్ధన్ రెడ్డి. శ్రీకాంత్ గౌడ్. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డబ్బాడి వెంకట్. నాయకులు సుభాష్ గౌడ్. ఖదీర్. రవీందర్ రెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. సిరాజుద్దీన్. అప్సర్.రవి. ప్రభు గౌడ్. బ్రహ్మానంద రెడ్డి. శోభన్. వార్డు సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక చింతనతోనే గ్రామం ప్రశాంతం

– కొమరబండ సర్పంచ్ నక్కల పద్మ, గోపాల్



**షాబాద్ జనవరి 07(ప్రజాజ్యోతి) :** ఆధ్యాత్మిక చింతనతోనే గ్రామం ప్రశాంతంగా ఉంటుందని సర్పంచ్ నక్కల పద్మ గోపాల్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు, గ్రామస్తులతో కలిసి నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా ఆలోచించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు గ్రామంలో మంచి జరగాలని మైసమ్మల పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను సక్రమంగా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుచేసి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారామన్ శేఖర్, వార్డు సభ్యులు లావణ్య, ఆంజనేయులు ,బాలమణి నారాహరి ,శివ లీల గ్రామస్తులు రమేష్ నర్సింలు లింగం రాములు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు ఆర్ఎన్.రాము డిమాండ్

అంబేద్కర్ విగ్రహం వద్ద మెమరాండం సమర్పణ



**షాద్ నగర్,జనవరి 07(ప్రజాజ్యోతి) :** షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా విస్తరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ యువకుడు ఆర్ ఎన్ రాము అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం మెమరాండం సమర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌరస్తాలో వాహనాల రద్దీ పెరగడంతో తీవ్రమైన ట్రాఫిక్ జాములు, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను అనేకసార్లు అధికారుల దృష్టికి తీస్కుళ్లినా ఫలితం లేకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించానని రాము తెలిపారు. రోడ్డు విస్తరణతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, డివైడర్లు, పాదచారుల మార్గాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. గతంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఇకనైనా ప్రజల ప్రాణాలకు ముప్పు తలెత్తకముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు ఆర్ ఎన్ రాము చేసిన ప్రయత్నానికి మద్దతు తెలుపుతూ షాద్‌నగర్ అభివృద్ధికి ఇది అవసరమైన అడుగు అని అభిప్రాయపడ్డారు.

## కబ్జాదారుల నుండి మమ్మల్ని రక్షంచండి

– నకిలీ డాక్యుమెంట్లతో కబ్జా చేస్తున్నారు

– పోలీస్ స్టేషన్ అధికారి మారినప్పుడల్లా డాక్యుమెంట్ తీసుకొని వస్తున్నారు.

– బాధితురాలు నిరసన వ్యక్తం చేస్తుంది



**కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజాజ్యోతి) :** కబ్జాదారుల నుండి మమ్మల్ని రక్షంచండని గాజులరామారం డివిజన్ ఇంద్రానగర్‌కు చెందిన లక్ష్మ వేడుకుంటుంది. వివరాల్లోకితే... ఇంద్రానగర్ చెందిన లక్ష్మ సర్వే నెంబర్ 221 2014లో ప్లాట్ నెంబర్ 20-261 కొన్నాము. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2019లో 58, 59 జీవో ప్రకారం 59 జీవో లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. మా ఇంటిపై నిరంతరం కబ్జాదారుడు జహీర్ ఖాన్ వాళ్ళ మనుషులను తీసుకువచ్చి మాపై దాడి చేస్తున్నారు. ఎన్నిసార్లు విన్నవించిన మా సమస్య పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవతలి వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసేందుకు వస్తున్నారు. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి పరిశీలించి మాకు న్యాయం చేయాలని పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారులు కోరుతున్నాం.

## విద్యార్థుల ఆరోగ్యం సురక్షత భవిష్యత్తుకు పునాది

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

**ముస్తాబాద్, జనవరి 7( ప్రజా జ్యోతి ):** విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలరని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ అన్నారు. చిన్న వయస్సు నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ముస్తాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో ముస్తాబాద్ మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్య సమస్యలపై వైద్య నిపుణులు విద్యార్థులకు పలు అవసరమైన సూచనలు అందించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం



పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఏఐ ఆధారిత వీడియో మెసేజ్‌ల ద్వారా కూడా సైబర్ నేరగాళ్లు మోసాలు చేస్తున్నారని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాలకు మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల్లో గోల్డెన్ అవర్ అత్యంత ముఖ్యమని, మోసపోయిన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. వైద్య శిబిరం ముఖ్యాంశాలు ప్రస్తుత కాలంలో విద్యార్థులను ఎక్కువగా వేధిస్తున్న సమస్యలు రక్తహీనత (బ్లడ్ సమస్యలు) మరియు కంటి సమస్యలని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు కంటి పరీక్షలు అవసరమైన వైద్య సూచనలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ యాజమాన్యానికి, పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బందికి, సురభి వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎంఈఓ రాజిరెడ్డి, ఎస్.ఐ గణేష్, డాక్టర్లు చంద్రశేఖర్ రావు, శ్రీకాంత్, అనురాధ, స్రవంతి, సురభి వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శ.

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జనవరి 7:** పెద్దపల్లి మండలంలోని గుర్రంపల్లి గ్రామానికి చెందిన గాదం మల్లయ్య, మదగాని



గట్టయ్య , రాధమ్మ కుటుంబాలను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇటీవలి కాలంలో వీరు కన్నుమూసిన నేపథ్యంలో కుటుంబ సభ్యులను ఓదార్చి మానవీయ సహానుభూతి ప్రకటించిన దాసరి మనోహర్ రెడ్డి, వారి కుటుంబాలను మానవీయ సహకారంతో ముందుకు నడిపేందుకు సాయం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ ఎంపిటిసి మాదిరెడ్డి తిరుపతిరెడ్డి, మూల మహేందర్ రెడ్డి, మామిడి తిరుపతి, బుర్ర స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు గాదం శీను, స్వామి వివేక్ పటేల్, రాజేందర్, సమ్మయ్య తదితర బిఆర్ఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## కొత్త సర్పంచ్ పాలనలో అక్రమ దందాలు...!

**కల్లూరు గ్రామం ప్రమాదంలో**

**సర్పంచ్ భర్తపై ఇసుక,మట్టి అక్రమ రవాణా ఆరోపణలు**

**గ్రామాభివృద్ధి మాట మరిచి అక్రమ సంపాదన బాట**

**కల్లూరు వనరుల దోపిడీపై గ్రామస్తుల ఆగ్రహం**

**కల్లూరు గ్రామాన్ని కాపాడండి**

**కోరుట్ల, జనవరి 07 ప్రజాజ్యోతి:** కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ చిట్నేని లత భర్త చిట్నేని రమేష్‌పై అక్రమ ఇసుక రవాణా, గుట్టలు తవ్వకం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.సర్పంచ్ పదవి చేపట్టిన కొద్ది రోజుల్లోనే గ్రామాభివృద్ధిని పక్కనపెట్టి అక్రమ సంపాదనపై దృష్టి పెట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన చేస్తామని ఇచ్చిన హామీలు అమలు కాకుండా, వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలింపు, గుట్టలు తవ్వి మట్టి



రవాణా కొనసాగుతోందని స్థానికులు వాపోతున్నారు.సొంత జేసీబీలతో పాటు అనేక ట్రాక్టర్లను వినియోగిస్తూ మొరం మట్టి, ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, చెరువు కాల్వలకు నష్టం కలిగేలా తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలతో కూడా ఈ అక్రమ రవాణా జరుగుతుందనే విమర్శలు ఉన్నాయి.ఇటీవల అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను గ్రామస్తులు అడ్డుకుని అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని చిట్నేని రమేష్‌కు చెందిన ఒక జేసీబీతో పాటు ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎమ్మార్వో కృష్ణ చైతన్యను ప్రతినిధి ఫోన్ ద్వారా వివరణ కోరగా, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా సరే విడిచిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన







తెలిపారు.గ్రామాభివృద్ధి కోసం ఎన్నికైన ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులే గ్రామ వనరులను అక్రమంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు కల్లూరు గ్రామంలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని గ్రామాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. రానున్న రోజుల్లో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

## భగవద్గీతే నిజమైన విద్యకు పునాది

**సిద్ధార్థ విద్యా సంస్థల పదవతరగతి విద్యార్థులకు దేవనాథ జీయర్ స్వామీజీ బోధ 10వ తరగతి విద్యార్థులకోసం ఎగ్జామ్ ఛాలెంజెస్ మోటివేషనల్ సెషన్ అనే ప్రేరణాత్మక కార్యక్రమం**

**జగిత్యాల టౌన్,జనవరి 07,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని సిద్ధార్థ విద్యాసంస్థ ఆధ్వర్యంలో మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో సూర్య గ్లోబల్ స్కూల్, జ్యోతి హై స్కూల్, మానస హై



స్కూల్స్ లలో విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఉద్దేశంతో పదవ తరగతి విద్యార్థులకోసం ఎగ్జామ్ ఛాలెంజెస్ మోటివేషనల్ సెషన్ అనే ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సందేశాలు పిల్లలకు వివరించారు ఈ సందర్భంగా జీయర్ స్వామీజీ మాట్లాడుతూ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయ విలువలు తప్పనిసరిగా నేర్పాలని అన్నారు. విద్యకు ఎప్పటికీ ఫుల్ స్టాప్ ఉండదని, ప్రతి వ్యక్తి జీవితాంతం నిత్యా విద్యార్థిగానే ఉండాలని స్పష్టం చేశారు.నేటి విద్యా విధానం కేవలం డబ్బు సంపాదించి సెటిల్ అవ్వడానికే పరిమితం అయిపోతోందని విద్య అసలు ఉద్దేశం అది కాదని హితవు పలికారు ప్రస్తుత చదువు విద్యార్థిని వ్యక్తిత్వంతో కూడిన వ్యక్తిగా నిలబెట్టడం



లేదని,అందులో విలువలు,సంస్కారం లోపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1940 ప్రాంతంలో భారతీయులను బానిసలుగా మార్చే ఉద్దేశంతో మెకాలే రూపొందించిన విద్యా విధానం ఇప్పటికీ ప్రభావం చూపుతోందని, అయితే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఆ వ్యవస్థను మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రపంచంలోని అనేక దేశాల్లో భగవద్గీతను బోధిస్తున్నారని,పాకిస్తాన్ వంటి దేశాల్లో కూడా గీతను మూలభాష అయిన సంస్కృతంలోనే బోధిస్తున్నారని తెలిపారు.మనం ఎంత సంపాదించాలనే దానికోసమే చదువుతున్నామని ప్రపంచానికి విజ్ఞానం అందిస్తున్నామనుకుంటూ మనమే చీకట్లో ఉన్నామని ఆలోచనాత్మకంగా వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భగవద్గీతను అధ్యయనం చేయాలని, దాని ద్వారా క్రమశిక్షణ, ఒత్తిడి నుండి ఉపశమనం ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. నేటి చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా, మంచి మనిషిగా తీర్చిదిద్దేలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీయర్ స్వామీజీ సందేశాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రేతించాయి. ఈ కార్యక్రమం ప్రజ్ఞా వికాస్ కో ఆర్డినేటర్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీ యాదగిరి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించబడటం గర్వకారణమని పాఠశాల నిర్వాహకులు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు,రజిత రావు ,మౌనిక రావు ,సుమన్ రావు తెలిపారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఆసక్తితో వీక్షించి, జీయర్ స్వామీజీ ప్రసంగానికి విశేష స్పందన వ్యక్తం చేశారు.

## ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం : జిల్లా ఎస్పీ మహేష్ గితే

**ముస్తాబాద్, జనవరి 7( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం పోలీస్ అధికారులు, సిబ్బందికి శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం ప్రజలకు సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని అన్నారు. పోలీసులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో భాగంగా రోజువారీ పని ఒత్తిడి, ఫీల్డ్ డ్యూటీలు, రాత్రి పూట విధులు నిర్వహించాల్సి వస్తున్న నేపథ్యంలో పోలీసులు తప్పనిసరిగా తమ ఆరోగ్యంపై ప్రత్యేక



శ్రద్ధ చూపాలని సూచించారు. పోలీసుల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరీక్షల కోసం కొంత సమయం కేటాయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యుల బృందం పాల్గొని రక్తపోటు, షుగర్, హృదయ సంబంధిత పరీక్షలతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు మరియు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు. విధి నిర్వహణ కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ యాజమాన్యానికి, ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మొగిలి, ఎస్ఐ గణేష్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

### బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ స్టడీ సర్కిల్ సూపర్ స్పస్

**జగిత్యాల టౌన్,జనవరి 07,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కేంద్రంలో 2 సంవత్సరాలుగా ప్రవేశాలు లేక ఎస్సీ స్టడీ సర్కిల్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం వెలుగు వెలిగిన ఎస్సీ స్టడీ సర్కిళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రమంగా తమ ప్రతిభను కోల్పోతూ వచ్చాయని ఆయన అన్నారు రాష్ట్రం మొత్తం లో స్టడీ సర్కిల్లు రెండు సంవత్సరాల నుండి నిలిచిన బోధన ప్రవేశాలు లేక ఇదే పరిస్థితి లో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సీ స్టడీ సర్కిల్ పరిస్థితి మరి దారుణంగా ఉంది 2024 ఆగస్టు 17 నుంచి అడ్మిషన్లు లేక మూత పడ్డాయని, నిధుల మంజూరు లేకపోవడం, భవనాల అద్దె, ఇతర వసతులు లేకపోవడంతో తాళాలు పడిపోయాయి.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్టడీ సర్కిల్ కు బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకు మొత్తంగా రూ. 1.28 లక్షల అద్దె చెల్లిస్తూ వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అద్దె చెల్లింపు మెల్లిగా తగ్గిపోయింది దాదాపు 15 నెలల బకాయిలు



పేరుకు పోగా, భవన యజమానులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాడు.ఈ క్రమంలోనే డిసెంబర్ నెల రెండో వారంలో మూడు నెలల అద్దె బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది.డైరెక్టర్తో పాటు, అకౌంటెంట్, ఇతర సిబ్బందికి దాదాపు ఏడాదిగా వేతనాలు రావడం లేదు. చాలా మంది ట్యూటర్లకు లక్షలాది రూపాయల బోధన బకాయిలను పెండింగ్లోనే పెట్టడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 ఎస్సీ స్టడీ సర్కిల్స్ లో ఒక హైదరాబాద్ మినహాయించి మిగిలిన అన్ని స్టడీ సర్కిల్స్ లోనూ 17 నెలలుగా శిక్షణ నిలిచి పోయింది. ఆర్థిక సంవత్సరంలో రెండు బ్యాచ్లను నిర్వహించాల్సి ఉండగా, ఆ విధానానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడేసింది. సిఆర్ పాలనలో ఎస్సీ స్టడీ సర్కిల్ సూపర్ స్పస్ నడిచాయని గుర్తు చేశారు స్వరాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ హయాంలో ఏటా వందలాది మంది నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలు, ఉద్యోగ పరీక్షలకు సంబంధించి నాణ్యమైన శిక్షణను ఇవ్వడంతో పాటు, శిక్షణ ఇస్తున్నంత కాలం ఉచితంగా వసతి, భోజన సౌకర్యం కల్పిం చేందుకు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రతి జిల్లాలో ఒకో వర్గానికి ఒకటి చొప్పున 33 జిల్లాల్లో 132 స్టడీ సరిళ్లను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారు స్టడీ సరిళ్లు కేవలం పోటీ పరీక్షలకు సిద్ధంచేసే శిక్షణ కేంద్రాలుగానే కాకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధిని అందించే భరోసా కేంద్రాలుగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కేవలం హైదరాబాద్ నగరంలో ఏపీ ఎస్సీ స్టడీ సర్కిల్ పేరిట ఒక్క కేంద్రాన్ని మాత్రమే నిర్వహించేవారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పెద్దసంఖ్యలో సర్కారు కొలువుల భర్తీ చేపట్టింది.జగిత్యాల జిల్లా కేంద్రంలో సిఆర్ సహకారంతో రూ. 1.20 కోట్లతో ఎస్సీ స్టడీ సర్కిల్‌ను తాను ఏర్పాటు చేసామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారుమొదటి ఏడాది జనవరిలో 100 మంది ఉద్యోగార్థులకు శిక్షణ ఇచ్చేందుకు సమాయత్తమైందని, దరఖాస్తులను ఆహ్వానించి మొదటి బ్యాచ్‌లో 45 మంది మహిళలకు, 45 మంది పురుషులు మొత్తం 90 మందికి స్టడీ సర్కిల్‌లో కోచింగ్ అవకాశం కల్పించామని అయన తెలిపారు.భోజనం, వసతి కల్పిస్తూ,ఐదు నెలల పాటు శిక్షణ ఇచ్చాం. కోచింగ్ ప్రారంభమైన కొద్ది రోజులకే టీఎస్‌పీఎస్సీ



గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు.తెలంగాణ పోలీస్ శాఖ ఎస్ ఐ కానిస్టేబుల్ పోస్టుల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం వలన ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చాం తెలిపారు.జగిత్యాల ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 90 మంది అభ్యర్థులు ఐదు నెలలపాటు శిక్షణ తీసుకున్నారని, ఇందులో 42 మంది తొలి ప్రయత్నంలోనే మెరుగైన ఫలితాలు సాధించారు.
10 మంది గ్రూప్ 1 మెయిన్స్‌కు, ఎస్ ఐ మెయిన్స్‌కు 32 మంది విద్యార్థులు ఎంపికయ్యారు, అత్యంత కఠినమైన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో పది మంది ఎంపిక ఎంపికయ్యారని అన్నారు
ఎస్సీ స్టడీ సర్కిల్స్ నిర్వహణను కేసీఆర్ ప్రభుత్వం చాలా పకడ్బందీగా నిర్వహించింది. ప్రతి సర్కిల్కు ఒక డైరెక్టర్, ఒక కో ఆర్డినేటర్, అకౌం టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ముగ్గురు ఆఫీస్ సబార్డినేట్లను నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాల మాట దేవుడెరుగు భరోసాగా నిలిచే ఎస్సీ స్టడీ సర్కిళ్లను మూసేసింది. కనీసం భవనాల అద్దె కట్టలేని దుస్థితిలో ఏడాదిగా తాళం వేసి పెట్టడంతో నిరుద్యోగ యువతీయువకుల్లో అసహనం వ్యక్తమవుతున్నది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగార్థులతో కళకళలాడుతున్న జగిత్యాల ఎస్సీ స్టడీ సర్కిల్ (ఫైట్) జగిత్యాలలో ఎస్సీ స్టడీ సర్కిల్ మంజూరు చేయించిన తక్కువ టైంలో అన్ని సౌకర్యాలు కల్పించినం. మంచి ఫ్యాకల్టీని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా తక్షణమే స్టడీ సర్కిల్స్ కు సంబంధించిన శిక్షణ తరగతులను ప్రారంభించాలని, బకాయిలను విడుదల చేయాలని సంబంధింత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను డిమాండ్ చేశారు.

## వైరా రెండో వార్డ్ కౌన్సిలర్ రేసులో తిరుపతి శీను




**ఖమ్మం - వైరా: జనవరి 7 ప్రజాజ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ కి చెందిన తిరుపతి శ్రీనివాసరావు రెండో వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నట్టు తెలిసింది. వార్డ్ బిసి రిజర్వేషన్ అయితే శ్రీనివాసరావు పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ ఆశిస్తున్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తనకు అవకాశం ఇస్తారని శ్రీనివాసరావు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు, ప్రజల్లో అభిమానాన్ని పొందుతున్నారు. రెండో వార్డ్ లో నివాసం ఉన్న తమ్మిశెట్టి గురవమ్మకి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల వల్ల కట్టుకోలేని పరిస్థితుల్లో ఉంటే, బేస్ మట్టం లెవల్ వరకు సిమెంట్ సాయం చేశాడు. అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. సామాజికసేవ కార్యక్రమంలో సురుగ్గా పాల్గొంటు ప్రజల అభిమానాన్ని పొందుతున్నాడు. వార్డులో మంచి పేరున్న శ్రీనివాసరావుకి కాంగ్రెస్ బీఫామ్ ఇస్తే మంచి మెజారిటీతో గెలుస్తాడని, వార్డు ప్రజలు అనుకుంటున్నారు

## కల్లూరు హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రాండి

- ఆరోగ్య శాఖ మంత్రి రాజ నరసింహకి ఎమ్మెల్యే ఆహ్వానం



**సత్తుపల్లి జనవరి07(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్యశాల ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండటంతో, తెలంగాణ రాష్ట్ర మంత్రి నరసింహ వారిని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హైదరాబాద్ సెక్రటేరియట్ వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా హాస్పటల్ ప్రారంభోత్సవానికి తప్పకుండా రావాలని, అలాగే సత్తుపల్లిలో డయాలసిస్ సెంటర్ మంచిగా నడుస్తుంది అని, కల్లూరు కూడ ఒక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, దీనివలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రికి ఆమె విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో నిర్ణయం తీసుకుంటానని అన్నారు.

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే
## నవీన్ యాదవ్‌ను కలసిన ఏఎంసి ఆనంద్ బాబు



**సత్తుపల్లి జనవరి 07(ప్రజా జ్యోతి)** ఇటీవల జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన నవీన్ యాదవ్ సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపు పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ సత్తుపల్లి టీం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ యూత్ సభ్యులు అందరూ కలిసి నా గెలుపు కోసం చాలా కృషి చేసి గెలిచే వరకు వెంట ఉండి,గెలిపించారని సత్తుపల్లి కాంగ్రెస్ టీంకు అభినందనలు తెలియజేశారు. అందరూ కలిసి సమిష్టిగా నాకోసం ప్రచారం చేసి గెలిపించారని తెలిపినారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకుడు మట్టా చెన్నారావు ఉన్నారు.

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు
## నగర మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ ఆధ్వర్యంలో సన్మానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఏసీ మెంబర్ చోట బాబా,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ మహమూద్, సయ్యద్ ఫరీద్ ఖాదిరి,మహమ్మద్ వసీం,మహమ్మద్ , ముహమ్మద్ గౌస్,మొహమ్మద్ ఫజల్,మహమ్మద్ యాకుబ్ పాషా,సయ్యద్ ఉమర్,మొహమ్మద్ ఖదీర్, మహమ్మద్ కైసర్,మహమ్మద్ ఖదీర్ ఉల్లా,సయ్యద్ మేరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మైనార్టీలకి న్యాయం చేయాలని జరగబోయే ఖమ్మం మున్సిపల్ ఎలక్షన్ లో అత్యధిక సీట్లుని గెలిపించుకుని ప్రభుత్వానికి అండగా ఉండే బాధ్యత తీసుకోవాలని కోరారు.ముస్లిం మైనార్టీలకి భవిష్యత్ లో ఆర్థిక సహాయం రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ముస్లిం మైనార్టీలకు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి, పట్టణ స్థాయి పోస్ట్ లు ఇవ్వాలని కోరారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధం కావాలి

- 20 ఏండ్ల తర్వాత పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కూనంనేనిదే.
- పాల్వంచలో అధిక డివిజన్ లలో సీపీఐ అభ్యర్థులు గెలవాలి.
- సీపీఐ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి** రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో 27 డివిజన్ ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత సీపీఐ కి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దక్కుతుంది అని అన్నారు. రాజకీయ లబ్దికోసం గత ప్రజాప్రతినిధులు పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా అడ్డువద్దారని, ఎన్నికల హామీలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ ఏ గా తనను గెలిపిస్తే పాల్వంచకు ఎన్నికలు నిర్వహిస్తానని హామీ ఇచ్చిన కూనంనేని దానిని నిలబెట్టుకున్నారని అన్నారు. పాల్వంచ సమగ్రాభివృద్ధికి సిపిఐ కట్టుబడి ఉందని, అధిక స్థానాలలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని. రాజకీయ లబ్దికోసం గత ప్రజాప్రతినిధులు పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా అడ్డువద్దారని, ఎన్నికల హామీలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ ఏ గా తనను గెలిపిస్తే పాల్వంచకు ఎన్నికలు నిర్వహిస్తానని హామీ ఇచ్చిన కూనంనేని దానిని నిలబెట్టుకున్నారని అన్నారు. పాల్వంచ సమగ్రాభివృద్ధికి సిపిఐ కట్టుబడి ఉందని, అధిక స్థానాలలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని , దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు పాల్వంచ పట్టణ నుండి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజా, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వల్లపు యాకయ్య, చెరుకూరి శేఖర్, బాబు, ఎండీ అస్లాం, మన్నెం వెంకన్న, మడుపు ఉపేంద్ర చారి, ఎస్ ఏ రెహమాన్, బిక్కులాల్, వాడే లక్ష్మ, , బీమా నాయక్, శంకర్, తులసీరామ్, ఇరుకు రామారావు, వెంకటరత్నం, ఆదినారాయణ, రాజేష్ నాయక్, జిలానీ, రవి, చర్ప శ్రీను, బాబురావు, శెట్టి చేరాలు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గంగారంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

- గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోండి ఏడిఈ ప్రసాద్ బాబు



**సత్తుపల్లి జనవరి07(ప్రజా జ్యోతి)** నేడు గంగారం గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సదస్సును గురువారం ఏర్పాటు చేయుచున్నారు కాబట్టి, ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు బుధవారం తెలియజేశారు. గంగారం గ్రామంలో33/11_.వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు గురువారం విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయుచు న్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్ పర్సన్ తెలిపారు. దీనిలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసులు పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన, విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ వి వేణుగోపాల చారి సెల్ నెంబర్ 871248 131, కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314,ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని,లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

### ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను
## ఆకస్మిక తనిఖీలు చేసిన డిఎంహెచ్ఓ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్డులో గల సమత నర్సింగ్ హోమ్, సత్య స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్,సిరిన్ స్కానింగ్ స్వంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్దమని, ప్రతి రేడియోలాజిస్ట్,గైనకాలాజిస్టులు పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం నియమ నిబంధనలకు పూర్తిగా లోబడి గర్భిణీ స్త్రీలకు స్కానింగ్లు నిర్వహించాలని, ఎందుకోసం స్కానింగ్ చేస్తున్నారో గర్భిణీ స్త్రీకి తెలియజేసి ఆమె అనుమతి పత్రాన్ని కూడా ఫాం 'ఎఫ్ఞ తో పాటు జతచేసి పెట్టాలని, 'ఇచట గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు. చేసినవారు చట్టరీత్యా శిక్షర్హులు' అని వెయిటింగ్ హాల్ లో అందరికి కనిపించే విధంగా బోర్డ్ పెట్టాలని,స్కానింగ్ రిపోర్టులను ఆన్లైన్, ఆఫ్లైన్ లో ప్రతినెలా సబ్మిట్ చేయాలనీ, జిల్లాలో, రాష్ట్రంలో ఆడపిల్లల శాతం తగ్గిపోతున్నదని,అబార్షన్లు చేయవద్దని,భ్రూణహత్యలు మహా పాపమని,స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా వుందని, డాక్టర్లు నైతికంగా ప్రవర్తించాలని, స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో లేనప్పుడు స్కానింగ్ రూంలకు తాళం వేసి ఉంచాలని, పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని, తనిఖీల్లో భాగంగా స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న సేవలు, రిజిస్టర్లు, రికార్డులు మరియు నిబంధనల అమలును పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సమతా నర్సింగ్ హోమ్ , డా.బుగ్గవీటి సమతా,సిరిన్ సి.టి. స్కానింగ్,డయాగ్నస్టిక్ సెంటర్ డా.జి.అనిల్ కుమార్ లకు సూచించారు. లింగ నిర్ధారణకు సంబంధించిన ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి,సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు హెచ్చరించారు.

## గిరిజన సంక్షమ ఉపాధ్యాయుల సమస్యలపై వినతి



**భద్రాచలం, జనవరి 7,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షమ శాఖ ఉప డైరెక్టర్ శ్రీ జి. అశోక్ గారిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌లను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ భేటీలో గిరిజన సంక్షమ శాఖ పరిధిలోని పాఠశాలలకు సంబంధించిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రజల సేవా పాఠశాలలకు పాఠశాల నిధులు మంజూరు చేయాలని, పదవీ విరమణ క్యాలెండర్‌ను తక్షణమే ప్రకటించాలని కోరారు. అలాగే గిరిజన సంక్షమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేసి ప్రక్రియను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సేవా సిబ్బందిని నియమించాలని, గిరిజన సంక్షమ శాఖ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను క్రమబద్ధీకరణ, ధృవీకరణకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ బి. రాజు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. మురళీమోహన్, జిల్లా కార్యదర్శులు శ్రీ విజయ్ కుమార్, శ్రీ ఎం. సత్యనారాయణ, ఐటీడీఏ ఉపకమిటీ కన్వీనర్ శ్రీ టి. బాలు, భద్రాచలం మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శ్రీ కొమరం శ్రీనివాస్, శ్రీ ప్రసాద్, శ్రీ పూర్ణచందర్, రెసిడెన్షియల్ బాధ్యులు శ్రీ ఎస్. రవి, శ్రీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డిని
## కలిసిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జనవరి07(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి తుమ్మల సమక్షంలో ఖమ్మం మున్సిపాలిటీ నుంచి పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీలోకి సీఎం సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా సీఎం చిత్రపటాన్ని హిమాలయ ఎవరెస్టుపై ఎగరవేసిన సత్తుపల్లి కి చెందిన యువకుడు మోహిత్ కుమార్ సత్తుపల్లి శాసన సభ్యురాలు ముఖ్యమంత్రికి కల్పించి,ఆయన చిత్రపటాన్ని అందజేశారు. ఎవరెస్టు శిఖరం అధిరోహణకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అధికారులకు సిఫార్సు చేస్తూ సంతకం చేశారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు మట్టా చెన్నారావు ఆయనను కలిసినారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలపై, అభివృద్ధిపై, హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల కోసం సత్తుపల్లి కి రావాలని ముఖ్యమంత్రి కి ఆహ్వానం అందించారు. వారి వెంట తుమ్మల తనయుడు యుగంధర్ ఉన్నారు.

## "ప్రజాజ్యోతి" ఎఫెక్ట్



- భూ ఆక్రమణలతో ఆం 'బేజార్ ' కథనానికి స్పందించిన అధికారులు
- అక్రమంగా నిర్మించిన ర్యాంపును తొలగించిన సిబ్బంది
- ప్రజాజ్యోతి దినపత్రికను అభినందిస్తున్న ప్రజలు




**ఇల్లందు, జనవరి 7, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఆమ్ బజార్ లో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ఆపై అక్రమ నిర్మాణాలపై ప్రచురితమైన భూ ఆక్రమణలతో... ఆం 'బేజార్ణ అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం ఆమ్ బజార్ లో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ర్యాంపును అధికారులు సిబ్బందితో తొలగించారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణతో పాటు దర్జాగా నిర్మాణాల పట్ల నిష్పక్షపాతంగా కథనాలను ప్రతిరూపం చేసి అధికారుల దృష్టికి తీస్తుల్లిన ప్రజాజ్యోతి దినపత్రికను ప్రజలు, ప్రముఖులు అభినందిస్తున్నారు.

### రజబలినగర్‌లో పెద్దిరెడ్డిగూడెం
## సర్పంచ్, ఉపసర్పంచ్ పర్యటన

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఉ మౌలిక వసతుల కల్పనకు హామీ




**అన్నపురెడ్డిపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలం, పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీకి చెందిన రజబలినగర్ గ్రామాన్ని సర్పంచ్ సున్నం నాగభూషణం, ఉపసర్పంచ్ వేముల నరేష్ బుధవారం సందర్శించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం గ్రామ ప్రజల కోరిక మేరకు తొలిసారిగా వారు గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలపై అవగాహన పొందారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామ పెద్దలతో చర్చించారు.ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలను సర్పంచ్, ఉపసర్పంచ్‌లు సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయి అంశాలపై మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామపంచాయతీ ద్వారా తక్షణమే పలు మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్, ఉపసర్పంచ్‌లను కోరారు.

స్పందించిన సర్పంచ్ సున్నం నాగభూషణం మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలు కోరిన వసతులను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం శాంతినగర్ నుంచి రజబలినగర్ వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు.ఉపసర్పంచ్ వేముల నరేష్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ఏ సమస్యైనా తమ దృష్టికి తీసుకురావాలని, తాము ఇరవై నాలుగు గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో త్వరలో సోలార్ దీపాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఎర్రగుంట తెలుగు ఉపాధ్యాయులు మోతిలాల్‌తో పాటు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 74 ప్రకారం దివ్యాంగ క్రీడాకారులకు 2% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

### అంతర్జాతీయ పారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు

**గరిడేపల్లి,జనవరి 07,(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రూప్ఉ1, 2, 3, 4 మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో జీవో నెంబర్ 74 ప్రకారం దివ్యాంగ క్రీడాకారులకు (పారా స్పోర్ట్స్) కేటాయించాల్సిన 2% రిజర్వేషన్లు ఇప్పటివరకు అమలులోకి రాకపోవడం తీవ్ర అన్యాయమని అంతర్జాతీయ పారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు అన్నారు.పారా స్పోర్ట్స్ పాలసీ అమలు కాకపోవడం వల్ల అంతర్జాతీయ, జాతీయ,రాష్ట్రస్థాయిల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన అనేక మంది దివ్యాంగ క్రీడాకారులు విద్య,ఉద్యోగ, ఉపాధి,ఆర్థికరంగాల్లోతీవ్రంగా నష్టపోతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే 2023లో హైకోర్టు జీవో నెంబర్ 74 ప్రకారం స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్‌ను కూడా చేర్చి 2% రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీఉ2025ని ప్రవేశపెట్టి సుమారు ఏడు నెలలు గడిచినా అది ఇంకా కార్యరూపం దాల్చలేదని,దీని ప్రభావంగా టీజీపీఎస్సీ (౧ౡూజ)ఆధ్వర్యంలో విడుదలైన గ్రూప్ఉ1 నోటిఫికేషన్ లో దివ్యాంగ క్రీడాకారులు తీవ్రంగా నష్టపోయారని అమరారపు సైదులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 74ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్‌కు 2% రిజర్వేషన్లు తక్షణమే కల్పించాలని, ఇప్పటికే నష్టపోయిన దివ్యాంగ క్రీడాకారుల కు న్యాయం చేయాలని బలంగా డిమాండ్ చేశారు.



## డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడి


మొదటిపేజీ తరువాయి..

తీసుకుంటున్నట్లు తెలియడంతో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడి చేసింది. సోదాల సమయంలో.. అక్కడ మద్యం సేవిస్తున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించగా.. ఏడుగురిలో ఐదుగురికి గంజాయి పాజిటివ్ వచ్చింది. వీరిలో హైదరాబాద్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కూడా ఉండటం గమనార్హం. పట్టుబడిన వారిలో నలుగురు స్నేహితులు ఉన్నారు. వారంతా 2019లో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. గతంలో ఓ స్నేహితుడి పెళ్లి వేడుకకు వెళ్లిన సమయంలో వీరు మొదటిసారి డ్రగ్స్ రుచి చూశారు. ఆ సరదా.. కాలక్రమేణా వ్యసనంగా మారింది. అప్పటి నుంచి ఈ నలుగురూ తరచూ ఒకచోట చేరి డ్రగ్స్ సేవించడం అలవాటుగా మార్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వారికి డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అవుతుందనే కోణంలో విచారణ వేగవంతం చేశారు.

# ప్రజా పోరాటమే అవధిగా ఫార్వర్డ్ బ్లాక్

### తెలంగాణ రాజకీయాల్లోఅల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సరికొత్త వ్యూహం

### ఉ అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ జోజిరెడ్డితో ప్రత్యేక ఇంటర్వ్యూ..



**ప్రజా సమస్యలే లక్ష్యంగా ముందు ్కు,నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను అమలు చేయడమే లక్ష్యంగా తెలంగాణలో నాలుగో రాజకీయ ప్రత్యామ్నాయంగా పార్టీని బలంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి స్పష్టం చేశారు. యువత, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటమే పార్టీ దశ దిశ అని జోజిరెడ్డి తెలిపారు.ఆల్ ఇండియా పాడ్వర్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కరీంనగర్ జిల్లాకు చెందిన అంబటి జోజి రెడ్డి తో ప్రజాజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూ.....**

కరీంనగర్ బ్యూరో, జనవరి7( ప్రజాజ్యోతి:

**ప్రజాజ్యోతి : నేటి రాజకీయ పరిస్థితుల్లో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ద్వారా నేతాజీ సుభాష్ చంద్రబోస్ సిద్ధాంతాలను ఎలా అమలు చేయాలనుకుంటున్నారు.**

అంబటి జోజి రెడ్డి: ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని 1939లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించారు. “మీరు రక్తం ఇవ్వండి నేను స్వాతంత్ర్యం తీసుకొస్తాను” అనే పిలుపుతో యువతను ఉద్యమబాట పట్టించిన మహానాయకుడు ఆయన. బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి, స్వాతంత్ర్యానికి ముందే భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన చరిత్ర ఆయనది.ఆయన ఆశయాలకు కట్టుబడి తెలంగాణలో గత 16 ఏళు ్గా పార్టీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నాం. నేను రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీని బలోపేతం చేసే దిశగా మార్పులు చేపట్టాం. సెంట్రల్ కమిటీ సభ్యులు దేవరాజన్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కన్వీనర్‌లను నియమించి, సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించాం. ఒక నెలలో 50 వేల సభ్యత్వాల లక్ష్యంతో పని చేస్తున్నాం. ఈ సభ్యత్వం పూర్తయిన తర్వాత జిల్లా మహాసభలు, ఆపై రాష్ట్ర మహాసభ నిర్వహించి బలమైన కమిటీలను ఏర్పాటు చేస్తాం. ప్రజలందరూ ఈ ఉద్యమానికి సహకరించాలని కోరుతున్నాను.

**ప్రజాజ్యోతి : తెలంగాణ రాజకీయాల్లో ఫార్వర్డ్ బ్లాక్ పాత్ర భవిష్యత్తులో ఎలా ఉండబోతోంది?**

అంబటి జొజిరెడ్డి :తెలంగాణలో ఫార్వర్డ్ బ్లాక్ గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రభావవంతమైన పాత్ర పోషించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం నుంచి ఎమ్మెల్యేను గెలిపించాం. మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో దాదాపు 780 సీట్లు గెలిచాం. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థాయిలోనూ విజయం సాధించాం.భవిష్యత్తులో 45 ఏళ్లలోపు యువతను ముందుకు తీసుకొచ్చి రాజకీయ అవగాహన, శిక్షణ ఇచ్చి 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాం. పార్టీ మార్పులకు తావు లేకుండా క్రమశిక్షణతో కూడిన నాయకత్వాన్ని తయారు చేస్తాం. ప్రజల కోసం పోరాడే పోరాట వీరులుగా కార్యకర్తలను తీర్చిదిద్దుతాం. మొదట సభ్యత్వ కార్యక్రమం, తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేయడం మా లక్ష్యం. సభ్యత్వం ఉన్నవారికే బీ-ఫామ్ ఇస్తాం. వచ్చే ఎంపిటిసి, జడ్ పి టి సి, మున్సిపల్ ఎన్నికల్లో ముందు కంటే ఎక్కువ సీట్లు గెలుస్తాం

**ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనపై మీ అభిప్రాయం?**

అంబటి జొజిరెడ్డి : ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై స్పష్టమైన చర్యలు లేవు. బీజేపీ కూడా ఈ వ్యవహారాల్లో మౌనంగా ఉంది.
మూడు పార్టీలూ కలిసి తెలంగాణ ప్రజలను ముంచుతున్నాయి. ప్రజల సొమ్ము దోచుకున్న వారిని ప్రశ్నించే గొంతుకగా ఫార్వర్డ్ బ్లాక్ నిలుస్తుంది.

**ప్రజాజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షమ పథకాల విషయంలో మీ వైఖరి ఏమిటి? ప్రభుత్వం ఎంతవరకు పరిష్కరిస్తోందని భావిస్తున్నారు?**

అంబటి జొజిరెడ్డి: తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షభంలో ఉంది. యూరియా నుంచి రుణమాఫీ వరకు ఏ హామీ అమలుకాలేదు. రైతు బిడ్డలకు విద్య ఖరీదైనదిగా మారింది. రైతుల పిల్లలకు ఉచిత విద్య అందించే వ్యవస్థను ఫార్వర్డ్ బ్లాక్ తీసుకొస్తుంది. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.

**6ఉ11. కేంద్ర విధానాలు ఉ ప్రజా ఉద్యమాలు**

బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ ద్వారా ఆదానిఉఅంబానీలకు దేశ సంపదను కట్టబెడుతోందని, కార్మిక చట్టాల మార్పులు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని జొజిరెడ్డి విమర్శించారు. ఫెడరల్ వ్యవస్థను బలహీనపరుస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఫార్వర్డ్ బ్లాక్ పోరాడుతుందని తెలిపారు. ప్రజా ఉద్యమాలకు పార్టీ సంపూర్ణ



మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.

**ప్రజాజ్యోతి: రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏఏ అంశాల పై దృష్టి పెడతారు?**

అంబటి జొజిరెడ్డి : మూడు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నాయి. బీజేపీ మత రాజకీయాలు చేస్తోంది. బీఆర్ఎస్ అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైంది. అందుకే నాలుగో ప్రత్యామ్నాయంగా ఫార్వర్డ్ బ్లాక్ ప్రజల పక్షన నిలుస్తోంది. ‘హర్ ఘర్ నేతాజీ’ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ నేతాజీ ఆశయాలను తీసుకెళ్తాం. ఎన్నికల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర, పాదయాత్ర నిర్వహించి ప్రజలను మేల్కొలిపే కార్యక్రమాలు చేపడతాం.

**ప్రజాజ్యోతి ప్రతినిధి: రాబోయే ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ వ్యూహం ఏమిటి?**

అంబటి జొజిరెడ్డి : పార్టీ ని స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వరకు అన్ని స్థాయిల్లో పోటీ చేస్తాం. వామపక్ష, ప్రజాస్వామ్య శక్తులతో సిద్ధాంతపరమైన పొత్తులకు సిద్ధంగా ఉన్నాం. ప్రజల ప్రయోజనాలే మా రాజకీయ అజెండా.

**ప్రజాజ్యోతి ప్రతినిధి: రాబోయే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టో ఎలా ఉండబోతోంది?**

అంబటి జోజిరెడ్డి: ఉచిత విద్యా, వైద్యం, రైతు సంక్షమం, యువతకు ఉపాధి అంశాల పై ప్రాధాన్యత ఇస్తాం...

## ఫార్మా కంపెనీ మాకు వద్దు

- ప్రజాభిప్రాయంలో వెల్లడి
- 18 గ్రామపంచాయతీలో సర్పంచులు తీర్మానం
- బిక్కనూర్ బందు ప్రశాంతం
- అధికారుల మధ్య ప్రజల మధ్య సయోధ్య
- విషపు కోరల ఫార్మా కంపెనీ లు వద్దు
- పర్మిషన్ ఇస్తే ముందుగా విషం ఇవ్వండి..?
- బందుకు పిలుపునిచ్చిన నాయకులు వెల్లడి

**భిక్కనూర్ జనవరి 07 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలో ని బిక్కనూరు మండలం లో ప్రస్తుతం ఉన్న మికల్ ఫార్మర్ కంపెనీపై, నూతనంగా నిర్మించబోయే మికల్ ఫ్యాక్టరీ పై చర్యలు తీసుకోవాలని బుధవారం ప్రజాభిప్రాయ సేకరణకు శాంతియుతంగా బంద్ కు పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా ఆయా గ్రామాల రాజకీయ నాయకులు, తాజా మాజీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, విశ్రాంత ఉద్యోగులు, యువజన సంఘాల నాయకులు, ఆయా గ్రామాల పెద్దల సమక్షంలో మండల



కేంద్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ ముఖ్య ఉద్దేశం గతంలో నెలకొల్పబడిన మికల్ ఫ్యాక్టరీ వలన ఎన్నో అవాంఛనీయ ప్రమాదాలు జరుగుతున్నాయని అదేవిధంగా వాయి కాలుష్యం జల కాలుష్యం ప్రాణ నష్టం లాంటివి ప్రజలకు నష్టం వాటిల్లడం పై ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన వరుస కథనాల శీర్షికపై పలువురు ప్రశంసిస్తూ స్పందించి ప్రజాబి ప్రాయాన్ని వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ..! గతంలో ఏర్పాటు చేసిన మికల్ ఫ్యాక్టరీ వలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఈ ఫ్యాక్టరీ ఏర్పడడం తొలిదశలో ఏదో చిన్న పరిశ్రమల ఏర్పాటు చేస్తారని అప్పట్లో అనుకొని అనుమతులు ఇచ్చారా లేదా కానీ ప్రస్తుతం ఆ ఫ్యాక్టరీ విస్తరించి సుమారు 15 ఎకరాల వరకు నెలకొల్పబడింది. ప్రస్తుతం భారీ మికల్ ఫ్యాక్టరీగా నడుపుతున్న సందర్భంగా ఆయా గ్రామాల సుమారు 12 గ్రామాల ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతున్నారని అంతు చిక్కని రోగాల బారిన పడుతూ తరచూ వాంతులు, విరోచనాలు, నాడీ





వ్యవస్థ, మానసిక ఒత్తిడి, శారీరక నొప్పులు, కండరాల సమస్య, లివర్ ఫంక్షన్, కిడ్నీ ఫంక్షన్, లాంటి ఎన్నో రకరకాల వ్యాధులతో ప్రజలు నానా అవస్థలు పడుతున్న విషయాన్ని గమనిం మండల ప్రజలందరూ ఏకతాటిపై వచ్చి ఈ యొక్క సమావేశంలో ప్రజాభిప్రాయ సేకరణకు ముందుకు



వచ్చినటువంటి ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి ఫ్యాక్టరీ లు మన చుట్టుపక్కల గ్రామాలలో కూడా నెలకొల్పకూడదు వీటిని మూసివేయాలని, లేదా ఇక్కడ నుండి తరలించాలని ఉద్దేశంతో ఈ సభ వేదికను ఉద్దేశించి ఒకటిగా మాట్లాడుతున్న మనమందరికి అధికారులు సహకరించి ఈ యొక్క మికల్ ఫ్యాక్టరీలను మూసివేయాలని లేదా తరలించాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే ఫ్యాక్టరీలకు అనుమతిస్తే ముందుగా మాకు విషమిచ్చి ఫ్యాక్టరీలకు అనుమతులు ఇవ్వండి. ఎలాగో అనారోగ్యాలతో అవస్థలు పడి చనిపోయే కంటే విషమిస్తే తక్షణమే సంతోషంగా ప్రాణాలు సైతం త్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని సభాముఖంగా పలువురు వ్యాఖ్యానించారు. ఇదే తరుణంలో అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని వేచి చూడాలని అన్నారు. అదేవిధంగా అనుమతులు మాత్రం



ప్రజాభిప్రాయం మేరకు కచ్చితంగా ఆ యొక్క మికల్ ఫ్యాక్టరీలను నెలకొల్పేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా శాంతియుతంగా ప్రభుత్వానికి తెలిసేలా ముకుమ్మడిగా ప్రజలంతా బలోపేతంగా సాగుతూ మునుముందు నిరసన కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగే అవకాశాలు ఉన్న సందర్భంగా అధికారులు తక్షణమే స్పందించి ప్రజాభిప్రాయాన్ని ఏకీభవిస్తూ మికల్ ఫ్యాక్టరీలను మూసివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో బిలావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమద్ నల్లా సమీపంలో ఒక టెర్రరిస్టును స్థానికులు గుర్తించారు. ధన్ను పరోల్ వద్ద కూడా ఉదయం అతన్ని చూసినట్టు అధికారులకు సమాచారం అందింది. దీంతో అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఎస్ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఏడాది భద్రతా బలగాలు చేపట్టిన తొలి కీలక ఆపరేషన్ ఇదేనని, జమ్మూ ఐజీ, కథువా ఎస్ఎస్‌పీ శర్మ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారని భద్రతా బలగాలు తెలిపాయి. ప్రస్తుతం ఎదురెదురు కాల్పులు కొనసాగుతున్నాయి.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967